మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 27.04.2026 | సంపుటి : 01 | సంచిక : 111 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | MONDAY | 27.04.2026 | Volume : 01 | Issue : 111 | Pages : 12 | Cost : 2/- |







# మండలస్థాయికి 'ప్రజావాణి'

● న్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ● రెండో దశలో మండలాలకు విస్తరించండి ● సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు పూర్తి అధికారాలు ● ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్ ● అన్ని స్థాయిల్లో నిత్యం పర్యవేక్షించాలి : 'సీఎం ప్రజావాణి' సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం





**హైదరాబాద్, ఏప్రిల్ 26:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు (08.12.2023) మహాత్మ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రతి మంగళవారం 'సీఎం ప్రజావాణి' కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలను, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్‌స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత మండల స్థాయిలో నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలన్నారు. ప్రజావాణిలో

మిగతా2లో...

# 'నో స్టాక్' బోర్డులు కనిపించొద్దు!

- ●నేటిలోగా పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి
- ●ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదు
- ●ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు రానీయొద్దు: సీఎం
- ●సమస్య పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్
- ●ఉన్నట్టుండి 'క్రెడిట్' విధానం మార్చేస్తే ఎలా?
- ●ఆయిల్ కంపెనీల తీరుపై ముఖ్యమంత్రి అసహనం
- ●రాష్ట్రంలో 421 బంకులే మూతపడ్డాయి: అధికారులు



**అమరావతి, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై సీఎం చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. ఆదివారం ఉదయం ముంబై నుంచి ఒకసారి, రాష్ట్రానికి చేరుకున్న తర్వాత తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి సీఎస్ సాయి ప్రసాద్, ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో వరుస సమీక్షలు నిర్వహించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉండేలా చూడాలని.. ఇంధన సంక్షోభం తొలగిపోయి సాధారణ పరిస్థితులు నెలకొనేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, సోమవారం నాటికి ఎక్కడా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దన్నారు. ఎక్కడా బ్లాక్‌లో పెట్రోలు, డీజిల్ అమ్మకాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. రిటైలర్లకు క్రెడిట్ విషయంలో ఉన్నట్టుండి పాలసీ మార్చడం ఏంటని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను నిలదీశారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతులపై

మిగతా2లో...

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం.. ఉత్తర్వులు జారీ



**హైదరాబాద్,ఏప్రిల్ 26:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, కోదండరామ్ రెడ్డిని నియమిస్తూ ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ లెజిస్లేచర్ కౌన్సిల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి ఈ నియామకాలను ఆమోదించినట్టు ఉత్తర్వులలో పేర్కొన్నారు. మే 27, 2023 వ తేదిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు డి రాజేశ్వర్‌రావు, ఫారుఖ్ హుస్సేన్ ల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో వీరిద్దరి నియమించినట్టు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అరాచకం : రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పశ్చిమ బెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేబ్దీప్ ఛటర్జీని దారుణంగా హతమార్చారు. ఈ హత్యా ఘటనను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఈ రాజకీయాలకు తమ పార్టీ తలొగ్గదని ఆయన అన్నారు. దేబ్దీప్ మరణంతో తీవ్ర దు:ఖంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు రాహుల్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ 'నేడు పశ్చిమ బెంగాల్ లో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు. ఇప్పటికీ టిఎంసి భయోత్పాత పాలన కొనసాగుతోంది. ఓట్లు వేసిన తర్వాత బెదిరించడం, దాడి చేయడం, ప్రతిపక్షాల గొంతును నొక్కేయడం ఇదే టిఎంసికి ప్రధాన లక్షణంగా మారింది అని రాహుల్ ఎక్స్ పోస్టులో తీవ్రంగా ఆరోపించారు.'మేము కూడా మా కార్మికులను కోల్పోయాము, అయినప్పటికీ మేము ఎల్లప్పుడూ అహింసా మార్గాన్ని, రాజ్యాంగాన్నే ఎంచుకున్నాము. ఇదే మా



వారసత్వం, ఇదే మా సంకల్పం. దోషులందరినీ తక్షణమే అరెస్టు చేయాలి- అని రాహుల్ ఎక్స్ పోస్టులో టిఎంసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దేబ్దీప్ కుటుంబానికి పూర్తి భద్రత, నష్టపరిమారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఇలాంటి రాజకీయాలకు మేము తలవంచబోము. న్యాయం జరుగుతుంది అని రాహుల్ అన్నారు.



## కవిత పార్టీ ఏర్పాటుతో బీఆర్ఎస్ నేతల్లో వణుకు

**టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత**

**ఎక్స్‌లో ఆసక్తికరపోస్టు**

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ ఏర్పాటు పేరిట కవిత ఇచ్చిన మాస్టర్ స్ట్రోక్‌తో బీఆర్ఎస్ నాయకుల వెన్నులో వణుకు పుట్టించిందని ఆ పార్టీ నాయకులు విమర్శించారు.

మిగతా2లో...

# స్వీయ గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

**రాష్ట్ర ప్రజలు సీఎం పేరెత్తడానికే ఇష్టపడట్లేదు**

**తెలంగాణపై కుట్రలు ప్రారంభమయ్యాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 26:**రాష్ట్రంలో ముఖ్యమంత్రితో సహా కొంత మంది వ్యక్తులు తమకు సరైన గుర్తింపు రావడం లేదని కేసీఆర్‌పై విమర్శలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం అయిన తర్వాత కూడా యాక్టర్లు, యాంకర్ల నుంచి తెలంగాణ ప్రజల వరకు తన పేరెత్తడానికి ఇష్టపడటం లేదన్న ఆక్రోషంతోనే ప్రతిరోజు మాజీ సీఎంపై అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత

మిగతా2లో...



## ఎస్ఐఆర్ వల్ల నకిలీ ఓట్లను తొలగించవచ్చు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26:** ప్రజాస్వామ్య దేశంలో జనాభా లెక్కల సేకరణ గొప్ప కార్యక్రమం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జనగణనలో భాగంగా ఆయన ఆదివారం స్వీయ ధృవీకరణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జనగణనలో తొలిసారి కులగణన జరుగుతోందని పేర్కొన్నారు. వివరాలు చెప్తే సంక్షేమ పథకాలు తొలగిస్తారనే భయం

మిగతా2లో...

## త్వరలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు: మంత్రి పొన్నం

- పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులు..
- ప్రతి నియోజకవర్గానికి 1000 ఉచిత కుట్టు మిషన్లు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

సోమవారం ,
ఏప్రిల్ 27, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు దైలీ



# మండలస్థాయికి 'ప్రజావాణి'

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలను ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని సూచించారు. సంబంధిత విభాగాలకు పంపించి, వాటి పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. **ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు** ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలన్నారు. ఆలస్యం జరగకూడదని సూచించారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం అన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణి కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. **అవసరమైతే అప్పీల్ వ్యవస్థ** ఒకస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, పై స్థాయి అధికారికి అర్జీ అందేలా, ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతిని తెలుసుకునేలా వీలుండాలన్నారు. ఎక్కడైనా ఆలస్యం జరిగితే, సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతోందన్నారు. కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# 'నో స్టాక్' బోర్డులు కనిపించొద్దు!

(మొదటి పేజీ తరువాయి)

పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో మళ్లీ సాధారణ పరిస్థితి నెలకొనే వరకు రెవెన్యూ, పోలీసు, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయా లని కలెక్టర్లను ఆదేశించారు. **పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోండి** ముందుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అందుకొనేందుకు శనివారం ముంబై వెళ్లిన ఆయన.. తిరిగి ఏపీకి బయల్దేరే ముందు ఆదివారం ఉదయం అక్కడి నుంచే సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సమస్యపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,510 పెట్రోలు బంకులు (అవుట్ లెట్లు) ఉండగా... వాటిల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా 421 బంకులు మూతపడ్డాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఇంధన సరఫరా గతంలో కంటే పెరిగినా.. వాహనదారుల ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అకస్మాత్తుగా డిమాండ్ పెరిగిందన్నారు. ఆయిల్ సంస్థలు శనివారం 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్‌ను సరఫరా చేసినట్లు చెప్పారు. ఇంధన కొరత ఉందన్న భయాందోళనలతో వాహనదారులు పెట్రోలు బంకుల దగ్గర బారులు తీరుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆక్వా రైతులు డ్రమ్ముల్లో కొనుగోళ్లు జరుపుతారని, వారికి పెట్రోలు, డీజిలు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందని వివరించారు. **వాణిజ్య వినియోగదారుల కొనుగోళ్ల వల్లే..** తర్వాత రాష్ట్రానికి చేరుకున్న వెంటనే సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్లు జరపడం వల్లే సమస్య తలెత్తిందని అధికారులు వివరించారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఆదివారం కూడా 22 శాతం అధికంగా డిమాండ్ ఉందని తెలిపారు. డీజిల్ అమ్మకాలు సాధారణ పరిస్థితులతో (రోజుకు 9,048 కిలోలీటర్ల అమ్మకాలు) పోలిస్తే.. శనివారం 16 శాతం డిమాండ్ (10,556 కిలో లీటర్లు) పెరిగిందని, ఆదివారం కూడా 3 శాతం అధికంగా ఉందని చెప్పారు. నయారా, రిలయెన్స్, జియో తదితర ప్రైవేట్ కంపెనీలు తమ బంకులకు ఇంధన సరఫరాను పూర్తిగా నిలిపివేయడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని కలెక్టర్లు సీఎంకు చెప్పారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికారులు చెప్పగా.. సీఎం మరింత సీరియస్ అయ్యారు. 3 రోజుల క్రితమే గుర్తించినప్పుడు పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికలివ్వడం కాదని, ఫలితాలు చూపించాలని చురకలంటించారు. **రైతులకు కూపన్ విధానాన్ని పరిశీలించండి** వ్యవసాయం, ఆక్వా రంగాలకు డీజిల్ అవసరాలు పెరిగాయని, ప్రస్తుత రబీ సీజన్‌లో వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు కూపన్ విధానాన్ని ప్రవేశపెట్టి, డీజిల్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో ఒక్కసారిగా ఇంధన సమస్య తలెత్తడంపై విచారణ జరపాలని ఆదేశించారు. ప్రతి పెట్రోలు బంక్ దగ్గర రెవెన్యూ, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. **బ్లాక్ మార్కెటింగ్‌ను ఉపేక్షించొద్దు: మంత్రి నాదెండ్ల** మరోవైపు రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, ఒక్కసారిగా పెరిగిన ప్యానిక్ కొనుగోళ్ల వల్లే ఇబ్బందులు వచ్చాయని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుంచి సివిల్ సప్లయిస్ కమిషనర్ కన్నబాబు, అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాహనదారులు, ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు, అపోహలను తొలగించేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో రోజువారీగా అందుబాటులో ఉన్న డీజిల్, పెట్రోలు నిల్వల పరిస్థితిని జేసీలు, డీఎ?సవోలు మీడియా ద్వారా వెల్లడించాలని ఆదేశించారు. కొన్ని చోట్ల పెట్రోలు బంకుల నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టించి.. డీజిల్, పెట్రోలును బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని, కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రస్తుతం రబీ పంటల కోతలు, ఆక్వా పట్టుబడులు కొనసాగుతు న్నందున రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాగా.. డీజిల్, పెట్రోల్ సమస్యకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆరోపించారు. సీఎం చంద్రబాబు సమీక్షలకే పరిమితం కావడం సరికాదని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వీయ గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లుట్ల రఘు, హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు దాటినా కనీసం ప్రస్తావించడం లేదన్నారు. జేమ్స్ బాండ్ల మాదిరి బాండ్ పేపర్లు రాసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పారన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ సమస్యను 60 ఏండ్లల్లో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా తరాలకు తరాలనే అంగవైకల్యానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ప్రారంభించి మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌ను నల్లగొండనుంచి తరిమి కొట్టామన్నారు. జిల్లా రైతాంగం నీళ్ల కోసం వందల బోర్లు వేసి అష్టకష్టాలు పడే పరిస్థితి నుంచి పంట పొలాలకు సాగునీరు అందించేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. దేశానికే తలమానికంగా నిలబడే యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని చరిత్రలో నిలిచిపోయేలా రూ.1,800 కోట్లతో అత్యద్భుతమైన పుణ్యక్షేత్రంగా తయారు చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరువు కాటకాలతో ఇబ్బంది పడ్డ నల్లగొండ లాంటి జిల్లా అత్యధిక వరి ధాన్యం పండించే స్థాయికి వెళ్లిందంటే బీఆర్ఎస్ పరిపాలన ఫలితమేనన్నారు. అప్పు చేసిందు అని చెప్పే కాంగ్రెస్ నేతలు రెండేండ్లలో రేవంత్ రెడ్డి రూ.3.7 లక్షల కోట్ల అప్పు తీసుకువచ్చి ఇప్పటిదాకా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టులకు, కమిషన్లకే ఖర్చు పెట్టారని మండిపడ్డారు. 2023 సాధారణ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన స్కైరూట్ కంపెనీకి రిబ్బన్ కట్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు కమల్ హాసన్ ను మించిన నటులున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ పైన మళ్ళీ కుట్రలు ప్రారంభమయ్యాయనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# డబుల్ గేమ్

## శాంతి చర్చలంటూ అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు

## లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా.. ఆగని ఇజ్రాయిల్ దాడులు

## దిగ్బంధనాలు, బెదిరింపులతో చర్చలు అసాధ్యం : అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు



**టెహ్రాన్ ఏప్రిల్ 26:** అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నా యనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింపజేస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా...ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతిచర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. శనివారం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతిచర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు.ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు 'ప్రెస్ టీవీ' నివేదించింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకా దళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించడం అసాధ్యమని పెజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షల ను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# కవిత పార్టీ ఏర్పాటుతో బీఆర్ఎస్ నేతల్లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎల్.రరీ?పసింగ్, నవీన్ ఆచారి, మంచాల వరలక్ష్మి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ వదిలేసిన తెలంగాణ వాదాన్ని కవిత భుజానికి ఎత్తుకున్నారని, టీఆర్ఎసకు ఆమెనే నిజమైన హక్కుదారని అన్నారు. 2009లో మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్ గెలిచేందుకు కవితనే కారణమన్న విషయాన్ని గులాబీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ ముమ్మాటికీ సోషల్ మీడియా పార్టీనే అని, ఇప్పుడే ఇంత ఆగమైతే ఆ పార్టీ నాయకుల పరిస్థితి ఇకపై ఎలా ఉంటుందో ముందు ముందు తెలుస్తుందని హెచ్చరించారు. రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ తల్లి విగ్రహాలు, ట్యాంక్ బండ్‌పై జాతిపిత జయశంకర్ సార్ విగ్రహం పెట్టేందుకు ఏం ఇబ్బంది వచ్చిందని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

# ఎస్ఐఆర్ వల్ల నకిలీ ఓట్లను తొలగించవచ్చు: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వద్దన్నారు. అందరూ ధైర్యంతో వివరాలు ఇవ్వాలి అని కోరారు. "ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్‌ను అభినందించాలి. దీని వల్ల నకిలీ ఓట్లు తగ్గించొచ్చు. నకిలీ ఓట్ల తొలగింపుతో పోలింగ్ పర్సంటేజ్ పెరిగింది. హైదరాబాద్‌లో పోలింగ్ పర్సంటేజ్ 50 శాతం కూడా దాటడం లేదు. ఎస్ఐఆర్ పూర్తయితే ఇక్కడ కూడా పోలింగ్ పర్సంటేజ్ పెరుగుతుంది. తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధాని మోడీ రైల్వే, జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు" అని కిషన్ రెడ్డి తెలిపారు.

# త్వరలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు: మంత్రి పొన్నం

**ఉప్పునుంతల, ఏప్రిల్ 26:** డిండి కట్ట మైసమ్మ ఆలయం అభివృద్ధికి రూ. 10 కోట్ల నిధులతో సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఉప్పునుంతల మండలంలోని ఆలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ బోటింగ్, రిసార్ట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల సేవలను విస్తరించనున్నట్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఉచిత కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# యుద్ధం పేరిట గ్యాస్ దందా...

- ఏజెన్సీలే బ్లాక్ మార్కెట్ చేస్తున్న వైనం బుకింగ్ ఆలస్యం పేరిట అధిక ధరకు అమ్మకం
- డొమెస్టిక్ సిలిండర్ల నుంచి కమర్షియల్ సిలిండర్లకు రీఫిల్లింగ్..నామ్‌కే వాస్తేగా విజిలెన్స్




**హైదరాబాద్, ఏప్రిల్ 26:**అమెరికా ప్రోద్భలంతో ఎక్కడోనున్న ఇజ్రాయిల్... ఇరాన్‌పై యుద్ధం చేస్తే మనకేం టి అనుకునే వారి జేబులకు ఇప్పుడు చిల్లులు పడుతున్నాయి. ఆ ప్రభావం ఢిల్లీని దాటి హైదరాబాద్ గల్లీలపై పడుతోంది. ముఖ్యంగా ఇది 'వంటిట్లో కుంపట్లు' పెడుతోంది. కప్పు ఛారు తాగుదామన్నా.. ప్లేటు ఇడ్లీ తిందామ న్నా.. ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. యుద్ధం పేరు చెప్పి గృహ (డొమెస్టిక్), వాణిజ్య (కమర్షియల్) సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించటం, వినియోగదారుల అవసరాలను ఆసరా చేసుకుని వాటి ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచి దందా నడుపుతున్నా రు. తెలంగాణ వ్యాప్తంగా ఈ దందా నడుస్తున్నా...పౌర సరఫరాలశాల విజిలెన్స్ విభాగం పట్టీపట్టనట్టు వ్యవహరిస్తుండటం గమనార్హం. విభాగపు అధికారులు... ఐదారు వేల అక్రమ సిలిండర్లను సీజ్ చేశాం, దందా రాయుళ్లపై కేసులు నమోదు చేశామంటూ చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్ల యాజమానులు మాత్రం ఇప్పటికీ సిలిండర్లను బ్లాక్‌లోనే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇంతకు ముందు డెలివరి బారులు తమ దగ్గరికి వచ్చి సిలిండర్లను దించిపోయేవారని, కానీ ఇప్పుడు బ్లాక్‌లో అధిక మొత్తంలో 'సమర్పిస్తేనే' డెలివరీ చేయిస్తామంటూ ఏజెన్సీలే బెదిరిస్తున్నాయని పలు టిఫిన్ సెంటర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమర్షియల్ సిలిండర్ ధర ఇప్పుడు అసలు ధర కంటే రెండింతలు పెరిగి పోయిందని, ఇది తమకు భరించలేని భారంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **కమర్షియల్ రూ.5 వేలు.. డొమెస్టిక్ రూ.3,500** ఈ దందా వల్ల రూ.2,105 ఉన్న కమర్షియల్ సిలిండర్‌ను బ్లాక్‌లో ఏకంగా రూ.5 వేలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. రూ.950గా ఉన్న డొమిస్టిక్ సిలిండర్ ధరను దళారులు రూ.2 వేల నుంచి రూ.3,500 పెంచి అమ్ముకుంటున్నారు. దీంతో వినియోగదారులపై తీవ్ర భారాలు పడుతున్నాయి. అయినా అదికారుల్లో మాత్రం చలనం లేదు. డిస్ట్రిబ్యూటర్లు, సిబ్బంది, దళారులు, అధికార యంత్రాంగం కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ఈ దందాను నడుపుతున్నారని సమాచారం. అధికారుల అండదండలు బలంగా ఉండటం వల్లే దళారులు రెచ్చిపోతున్నారని తెలిసింది. మరోవైపు కమర్షియల్ సిలిండర్ కావాల్సిన వినియోగదారులు... డిస్ట్రిబ్యూటర్‌కు లేదంటే ఏజెన్సీకి ఫోన్ చేస్తే సరఫరా చేస్తారు. డొమెస్టిట్ సిలిండర్‌ను మాత్రం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో లేదా ఫోన్‌లో ఎలా బుక్ చేసినా ధరాభారం మాత్రం తప్పటం లేదు. **రీఫిల్లింగ్ దందా...** గ్యాస్ సిలిండర్ ధరలను భరించలేక హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని కొన్ని వందల హోటళ్లు, టిఫిన్ సెంటర్స్, రెస్టారెంట్లను నెలక్రితమే మూసేశారు. అందులో ఇప్పటికీ చాలా వాటిని తెరవలేదు. యుద్ధ తీవ్రత తగ్గి.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నప్పటికీ గ్యాస్ దందా మాత్రం అలాగే కొనసాగుతోంది. గ్యాస్ అక్రమ నిల్వలను ఆరికట్టాల్సిన అధికార యాంత్రాంగం దళారులకే వత్తాసు పలుకుతోంది. దీనికితోడు డొమెస్టిక్ సిలిండర్ల నుంచి గ్యాస్‌ను కమర్షియల్ సిలిండర్లకు రీఫిల్లింగ్ చేసి, ఆ మేరకు ధర పెంచి దండుకుంటున్న ఘటనలు అనేకం వెలుగు చూశాయి. ఇదే సమయంలో బుకింగ్ కావడం లేదంటూ ప్రచారం చేయటం, బుకింగ్ అయినప్పటికీ స్టాక్ లేదని చెప్పడం, కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్ముకోవటం తదితర పద్ధతుల్లో వినియోగదారుల నుంచి దందారాయుళ్లు భారీగా దండుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పౌర సరఫరాలశాఖ దీనికి అడ్డుకట్ట వేస్తుందా? లేదా? అనేది చూడాలి.

# కూనవరం మండలం కరకగూడెం గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ లోకి భారీ చేరికలు

- కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో 35 కుటుంబాల చేరిక

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, ఏప్రిల్ 25,:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలంలోని కరకగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్సార్సీపీ సర్పంచ్ కరక వెంకటేశ్వర్లు గారు మరియు 35 కుటుంబాలు ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలు, ప్రజా సంక్షేమ పథకాలు మరియు మండల స్థాయిలో పార్టీ నాయకత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వీరు టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నారు.పార్టీలో చేరిన వారికి మండల నాయకులు సాదరంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలనపై తమకు పూర్తి నమ్మకం ఉందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.పోడియం అప్పారావు: కూనవరం మండల ప్రధాన



కార్యదర్శి గడేసుల ప్రేమ్ చందు:మాజీ మండల అధ్యక్షులు కరక సర్వేశ్వరావు: మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కరక సాంబ: గ్రామ ప్రధాన కార్యదర్శి వీరి సమక్షంలో జాయిన్ అయ్యారు ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు





గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జాయిన్ చేసిన వారు:తెలుగుదేశం పార్టీ,కూనవరం మండల కమిటీ

# అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారె

- పాముకాటు బాధితునికి 2,00,000 రూపాయల ఎల్ఓసి మంజూరి

**ములకలపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 27):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనారోగ్య బాధితులకు అనుక్షణం అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో తన సిఫారసు ద్వారా ట్రీట్మెంట్ పొందుతున్న నియోజకవర్గంలోని అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన బోడా రవి, దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన రాజిని సూరమ్మ, చంద్రుగొండ మండలం గుర్రంగూడెం గ్రామానికి చెందిన పద్దం సులోచన లకు ఎల్ఓసిల ద్వారా ఉచిత ట్రీట్మెంట్ పొందుతున్న వారిని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.



త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామానికి చెందిన గౌర పెద్దిరాజు పాముకాటుకు గురై ట్రీట్మెంట్



పొందుతున్న అతనికి రెండు లక్షల రూపాయలు ఎల్ఓసి మంజూరు చేయించి, బాధితునికి స్వయంగా అందజేసి, మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు.

# ఐడీఓసీ పెద్దపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతి

- కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి ఏప్రిల్ 26** వాసవి మాత బోధనలు సమాజానికి మార్గదర్శకం సమానత్వం, సేవాభావం ఆచరణలోకి తేవాలియువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అధికారిక వేడుకలు ఐడీఓసీ పెద్దపల్లిలో వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్ తెలిపారు.ఆదివారం యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకాష్ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసవి మాత బోధనలు సమాజంలో సమానత్వం, సేవాభావం, సౌభ్రాతృత్వం



పెంపొందించేందుకు ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి స్ఫూర్తిని



తరతరాలకు చేరవేయాలని ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన, పర్యాటక శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాత హౌసింగ్ బోర్డ్ కాలనిలో బోరులో కొత్త మోటర్ వేయించిన 9 వ వార్డ్ కౌన్సిలర్ విభూది మహేశ్వరి

**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**వనపర్తి మున్సిపాలిటీ 9వ వార్డ్ మర్రి కుంట పాత హౌసింగ్ బోర్డ్ కాలనీలో మంచినీటి సమస్య ఉన్నందున గతంలో బోరులో మోటార్ లేనందున స్థానిక కౌన్సిలర్ విభూతి మహేశ్వరి ని వార్డు ప్రజలు కోరగా ఆ బోరు మోటర్ నేను చేపిస్తానన్ని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది వెంటనే వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రమేష్ కి స్థానిక కౌన్సిలర్ విభూతి మహేశ్వరి మాకు కొత్త మోటార్ కావాలని అడుగగా స్పందించి చైర్మన్ కమిషనర్ లు కొత్త మోటార్ సాంక్షన్ చేయడం జరిగింది నిరుపయోగంగా ఉన్న బోరును ఎవరు పట్టించుకో పోగా కొత్త మోటర్ తీసుకురాలేదు వార్డ్ ప్రజలు మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన విభూతి మహేశ్వరి 9వ వార్డ్ కౌన్సిలర్ ని మాకు మోటార్ వేయించగలరని అడుగగా వారి కోరిక మేరకు కొత్త మోటర్ వేసి ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చేసి దాహం తీర్చి నెరవేర్చింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ విభూతి





నారాయణ 9వ వార్డ్ ఇంచార్జి చీర్ల ఆంజనేయులు సాగర్ 9వ వార్డ్ అధ్యక్షుడు చీర్ల మన్నెంకొండ సాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల రాములు తెలుగు కృష్ణమ్మ మున్సిపల్ లైన్మెన్ రామకృష్ణ మున్సిపల్ బోర్ మెకానిక్ సురేందర్ వీరందరూ పాల్గొనడం జరిగింది

# జన గణన 2027 ను సమర్ధవంతంగా నిర్వహించాలి...

- సూపర్వైజర్స్ ఎన్యుమరేటర్లకు జనగణన-2027 ఫేజ్--2 శిక్షణ.
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26:**జన గణన 2027 ను పారదర్శకంగా , సమగ్రంగా నిర్వహించాలని




స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు.ఆదివారం రోజు బీబీనగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్వైజర్స్ ఎన్యుమరేటర్లకు జనగణన- 2027 ఫేజ్--2 శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనగణన శిక్షణ తరగతులు పూర్తి అవగాహన కలిగి గృహాల గణనలో ఎలాంటి తప్పులకు తావు లేకుండా ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేసే విధానాన్ని సమగ్రంగా చేపట్టాలన్నారు. ప్రతి అధికారి తమ బాధ్యతలను నిబద్ధత తో నిర్వర్తించాలని సూచించారు.అలాగే ఎన్యూమరేటర్లు సూపర్వైజర్ల కు శిక్షణను సమగ్రంగా , నాణ్యంగా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ , సంబంధిత అధికారులు , సూపర్వైజర్లు , ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్

- నూతన కలెక్టర్ గా ప్రతీక్ జైన్ కు బాధ్యతలు స్వీకారం



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్26సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాకు కొత్త కలెక్టర్గా ప్రతీక్ జైన్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధిపై చర్చించారు.ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా ప్రజలకు అందించడమే లక్ష్యమని చెప్పారు.

# డివైడర్ ల గోడల పై పోస్టర్లు అంటించిన వారిపై చట్ట పరమైన చర్యలు..

- డివైడర్లు, ఫ్లైఓవర్ గోడలపై పోస్టర్లు అంటించ వద్దు -- మున్సిపల్ చైర్పర్సన్ కుసుమ బాబు హెచ్చరిక..



**కోదాడ, ఏప్రిల్ 26/ ప్రజావాణి :**కోదాడ పట్టణ సుందరీకరణ కార్యక్రమంలో భాగంగా ప్రధాన రహదారుల మధ్య డివైడర్లు, ఫ్లైఓవర్ గోడలకు ఆకర్షణీయమైన రంగులు, బొమ్మలు వేయించినట్లు మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు తెలిపారు. అయితే ఇటీవల కొందరు వ్యక్తులు ఈ పెయింటింగ్స్పై వివిధ రకాల పోస్టర్లు అంటించి వాటి అందాన్ని దెబ్బతీస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు పట్టణ సౌందర్యానికి భంగం కలిగిస్తాయని పేర్కొంటూ, పోస్టర్లు అంటించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దే ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు.

# కన్యకా పరమేశ్వరి మాత 4644వ జయంతి



**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 26సంగారెడ్డి** యువజన మరియు క్రీడా శాఖ, సంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ.వాసవి కన్యకా పరమేశ్వరి మాత 4644 వ జయంతి ని గ్రీవెన్స్ హాల్, కలెక్టరేటు సంగారెడ్డి నందు జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ. తోపాజీ అనంత కిషన్ తెలంగాణ ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్, పుట్లూరి ప్రకాష్ యం.రాధాకిషన్ జె. బుచ్చిలింగం జె. మల్లేశం ఆర్. విజయ లక్ష్మీ కలెక్టరేట్ సూపరింటెండ్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. టి. అఖిలేష్ రెడ్డి జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం అధికారి, సంగారెడ్డి జిల్లా.

# తండ్రి జ్ఞాపకార్థం కుమారుడి దానం -- మల్కాపూర్ లో శ్రీ పార్వతి రాజరాజేశ్వర ఆలయానికి 51,000 విరాళం.

**కొండాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా వాణి):**మండలంలోని మల్కాపూర్ గ్రామంలో హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన డప్పు రత్నం గారి జ్ఞాపకార్థంగా, ఆయన కుమారుడు డప్పు అనంతయ్య తమ గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి ?51,000 విరాళంగా అందజేశారు.తండ్రి జ్ఞాపకాన్ని సజీవంగా నిలుపుకుంటూ, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో అనంతయ్య ఈ విరాళాన్ని సమర్పించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయన సేవాభావాన్ని అభినందిస్తూ, తండ్రి పేరు నిలబెట్టే విధంగా చేసిన ఈ విరాళం ఆదర్శప్రాయమని కొనియాడారు.దేవాలయ అభివృద్ధి, పునఃప్రతిష్ఠ మహోత్సవ ఏర్పాట్లకు ఈ విరాళం ఎంతో ఉపయోగపడుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు పెరగడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని స్థానికులు పేర్కొన్నారు. సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో భక్తులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# వనవాసి ధర్మ రక్ష సమితి ఆధ్వర్యంలో అయ్యవారీ గూడెంలో ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్ట



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్. 26. :**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కరకగూడెం పంచాయతీ అయ్యవారి గూడెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగినది విగ్రహ దాతలు వనవాసి ధర్మరక్షా సమితి రాజమండ్రి శాఖవారు 2020 లో గిరిజన గ్రామాలలో 108 అభయాంజనేయ స్వామి విగ్రహాలు ఇవ్వాలని వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది పోలవరం జిల్లాలోని 12 మండలాలలో ఈరోజు వరకు 93 విగ్రహాలు ఇవ్వటం జరిగినది ఈరోజు రాజమండ్రి శాఖ వారు కూడా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీలు ఖండ కమిటీలు ఆలయ అర్చకులు పాల్గొన్నారు ప్రతిష్ట అయిన తర్వాత ఒక గంట సేపు సమావేశం జరిగినది ఈ సమావేశంలో రాధాకృష్ణ గారు పద్మావతి గారు మాట్లాడుతూ ఈ సనాతన ధర్మం భారతదేశంలో ప్రారంభమై కొన్ని లక్షల సంవత్సరాలైనది నేటికీ కూడా ఇది కొత్తగానే ఉంటుంది ధర్మాన్ని కాపాడటంలో ముందు వరుసలో ఉన్న వారు వనములో నివసించేవారు గిరిజనులు వీరి దగ్గర నుండి మిగతా జాతులు సంస్కృతి సాంప్రదాయాలు నేర్చుకోవడం జరిగినది కనుక మీ మీ సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవి అందుకనే మన భారతదేశంలో ఇంకా ఈ ధర్మము నిలబడే ఉండటానికి కారణం ఆదివాసులే కనుక మన భాషను మరవద్దు మనసంస్కృతిని విడవద్దు

సోమవారం ,
ఏప్రిల్ 27, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# పెద్దపల్లి నియోజకవర్గంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న

● మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 26**పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ మరియు పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన పలు వివాహ కార్యక్రమాలకు మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఆయన హాజరైన వివాహాలు ఇవి: పెద్దపల్లి ఆర్య వైశ్య భవన్‌లో ఎల్లంకి పద్మ -- శ్రీనివాస్ ఏల్ ఐ సి గ కూతురు వివాహం పెద్దపల్లి తిరుమల గార్డెన్స్‌లో సంగెం సావిత్రి -- శ్రీనివాస్ కుమారుడి వివాహంసుల్తానాబాద్ విజయ గార్డెన్స్‌లో త్రిపుర నిర్మల -- అంజయ్య కూతురు వివాహం కాల్వ శ్రీరాంపూర్ పెగడపల్లిలో ఆరేళ్ల సుజాత -- మహేష్ గౌడ్ కూతురు వివాహం కాల్వ శ్రీరాంపూర్ కేజీన్ ఫంక్షన్ హాల్‌లో మిట్ట విజయ -- సమ్మ రావు కూతురు వివాహం కనగత్తి గ్రామానికి చెందిన ఇటియాల పద్మ -- బాపు రావు కుమారుడి వివాహం (జమ్మికుంట ఎం పి ఆర్ . గార్డెన్స్) ఈ సందర్భంగా ప్రతి నూతన దంపతులకు సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు



**ఇల్లంతకుంట / ప్రజావాణి**పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోసం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా చేపట్టారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు ఎర్రోజు వెంకటేశం, ఎర్రోజు ఆంజనేయులు, భాస్కర చారి, తిప్పారపు సంతోష్, తిప్పారపు శ్రీనివాస్, తిప్పారపు స్వామి, తిప్పారపు సురేష్, తిప్పారపు శ్రవణ్, సతీష్, నాగరాజు, ఎర్రోజు చంద్రశేఖర్, ఎర్రోజు అభిలాష్, ఎర్రోజు సత్యం, కాడల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు కోసం దరఖాస్తుల ఆహ్వానం

● తెలంగాణ,ఆంధ్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్



**రాయికల్ ;ఏప్రిల్ 26(ప్రజావాణి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే మరియు గౌరవ డాక్టరేట్ అవార్డుల కోసం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు లూసియానా యూనివర్సిటీ (అమెరికా) తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో-ఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి సామాజిక సేవలు చేసిన వారికి గౌరవ డాక్టరేట్ అవార్డు మరియు జనరల్ ఇంటర్నేషనల్ అవార్డులు మే 19 వ తేదిన దేశ రాజధాని ఢిల్లీలో అందించనున్నట్లు తెలిపారు దరఖాస్తు చేసుకునే వారు 9491322556 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# నూతన కార్యవర్గం నియామకం



**రాయికల్: ఏప్రిల్ 26 (ప్రజావాణి):**రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గల గ్రామ అభివృద్ధి కమిటి, హిందూ బంధువుల అభీష్టం మేరకు వచ్చే నెల5 న మంగళవారం నిర్వహించాలని నిర్ణయించినట్లు గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్ లు తెలిపారు.ఆదివారం కార్యక్రమ నిర్వహణ గూర్చి సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అధ్యక్షతన పంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమ కమిటీ అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా బయ్యని అంజి, కోశాధికారిగా చౌడారపు సంతోష్,మహిళాప్రతినిధులు,ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహ సభ్యులు, ప్రతినిధులుగా మరో 25 మందితో కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. హిందూ సమ్మేళన ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళామూర్తులు, హిందూ బంధువులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు నేతుల రాజేందర్, విడిసి ఉపాధ్యక్షులు ఓరుగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సిఐ లక్ష్మీనారాయణ కి ఘనంగా సన్మానం

● ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట ఏప్రిల్ 26 ప్రజావాణి** జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ బదిలీపై వెళుతున్న సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సత్కరించి దేవుని చిత్రపటాన్ని బహుకరించారు రాముల వారి కళ్యాణం ముత్యాల తళంబ్రాలుఅందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రామారావు మాట్లాడుతూ సీఐ గా ఛార్జ్ తీసుకున్నపటి నుండి రూరల్ కు సంబంధించి చాలా గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసారు అన్నారు.గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా పటిష్ట పోలీసు బంధవస్తు ఏర్పాటు చేశారన్నరుఇల్లందకుంట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ లక్ష్మీనారాయణ బదిలీ పల్లి వెళ్లడం చాలా బాధాకరంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్.కిరణ్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వీయగణన ప్రక్రియను ప్రారంభించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతిసారి ఏప్రిల్ 26:**రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన సెన్సస్--2027 స్వీయ గణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఆదివారం రోజు ముఖ్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చేత స్వీయగణన ప్రక్రియ విజయవంతంగా చేపట్టబడింది. ఈ కార్యక్రమం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు ఆధ్వర్యంలో జిల్లా కో ఆర్డినేటర్ , డిసీఓ రవినాయక్ పి. శ్రీనివాస్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ , సీపీఓ ఆఫీస్ సమక్షంలో నిర్వహించ బడింది. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తాను తన స్వీయగణనను పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడా స్వీయగణన ప్రక్రియ ద్వారా సెన్సస్--2027లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తమ దేశ అభివృద్ధి కోసం తన బాధ్యతను గుర్తించి స్వీయగణనను పూర్తి చేయడం అవసరమని తెలిపారు. స్వీయ గణన ద్వారా ఖచ్చితమైన గణాంకాలు సేకరించ బడతాయని , ఇవి భవిష్యత్తు ప్రణాళికలు , సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఎంతో ఉపయోగపడ తాయని వివరించారు. అధికారులు కూడా ఈ సందర్భంగా ప్రజలకు స్వీయగణన ప్రాముఖ్యతను వివరించి , అందరూ స్వచ్ఛందంగా ఈ కార్య క్రమంలో పాల్గొనాలని కోరారు. జిల్లాలో సెన్సస్-- 2027 స్వీయగణన కార్యక్రమం సజావుగా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు.

# కునవరం మండలం పాలగూడెం గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: టిడిపి నాయకుల హామీ



**ప్రజావాణి ప్రతినిధి కునవరం, మండలం ఏప్రిల్ 26:**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కునవరం మండలం, కరకగూడెం పంచాయతీ పరిధిలోని పాలగూడెం గ్రామస్తులు తమ గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు టిడిపి మండల నాయకులను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి అప్పారావు పోడియం, మాజీ మండలాధ్యక్షులు గడేసుల ప్రేమ్చంద్, మరియు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కరక సర్వేశ్వరావులి పాల్గొన్నారు. గ్రామస్తులు నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ప్రధాన సమస్యలు:బీటి రోడ్డు:లిలి గ్రామంలోని బీటి రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్గత రోడ్లు: గ్రామ అంతర్గత రహదారుల నిర్మాణం చేపట్టాలని కోరారు.చెరువుల మరమ్మతులు: గ్రామంలోని రెండు చెరువులకు గండ్లు పడటంతో సాగు నీటికి ఇబ్బంది కలుగుతోందని, వెంటనే వాటిని పూడ్చాలని విన్నవించారు.ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు లు మంజూరు చేయవలసిందిగా కోరారు మా గ్రామంలో 90% పూరీల్లల ఉన్నాయి తాగునీటి సమస్య:వేసవి కాలంలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ సమస్యలను విన్న నాయకులు పోడియం అప్పారావు పమాట్లాడుతూ, "ప్రజల ఇబ్బందులను తాము పూర్తిగా అర్థం చేసుకున్నామని, ఈ సమస్యలన్నింటినీ మన గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి గారి దృష్టికి తీసుకెళ్లి, సత్వరమే పరిష్కరించేలా కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, త్వరలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సరియం పొద్దయ్య, సరియం మహేష్, తమ్మయ్యలిలి మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ...

● ఆవిష్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26:**భువనగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను తగ్గించి యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మే 8 , 9 , 10 తేదీలలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్ ప్రాంగణంలో ఈ జాబ్ మేళా నిర్వహించబడనుంది. భువనగిరి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువత కూడా ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మెగా జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు పలు రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. సుమారు 20 కి పైగా సంస్థలు పాల్గొని 3500 కి పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్య అర్హతలు: 10వ తరగతి , ఇంటర్ , డిగ్రీ , డిప్లొమా , ఐటీఐ , ఇంజ నీరింగ్ ఇతర టెక్నికల్ అర్హతలు కలిగి ఉండాలి
జీతం: 12,000 నుండి 40,000 వరకు (అర్హతలు , నైపుణ్యాల ఆధారంగా) యువత స్వయం ఆధారితంగా ఎదగాలంటే ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవడం అవసరమని ఎమ్మెల్యే కుంభం అనిల్ పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. అభ్యర్థులు తమ రిజ్యూమ్ , ఆధార్ కార్డ్ , పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు , విద్యార్హతల సర్టిఫికెట్లు తీసుకొని హాజరు కావాలని సూచించారు. ముందస్తు నమోదు చేసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని తెలిపారు. భువనగిరి నియోజక వర్గాన్ని ఉపాధి అవకాశాల కేంద్రంగా అభివృద్ధి చేయడం , నిరుద్యోగ యువతకు స్థిరమైన జీవనోపాధి కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొన సాగిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చేస్తి , జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ , మున్సిపల్ చైర్మన్ , సీనియర్ నాయకులు , మండల , గ్రామాల ప్రజా ప్రతినిధులు , కౌన్సిలర్లు , కార్యకర్తలు పాల్గొన్నారు. చివరిగా యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు.

# మామిడి గూడెంలో అతిపెద్ద బృహద్ శిలా యుగం స్మశానవాటిక

● డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి











**పాల్వంచ/మన ప్రజావాణి (ఏప్రిల్ 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం మామిడిగూడెం పరిధిలోని గుట్టల్లో తెలంగాణలోనే అతిపెద్ద "బృహత్ శిలా యుగం స్మశాన వాటికను "తెలంగాణ డిస్కవరీ టీం" ఆదివారం రోజు వెలుగులోకి తెచ్చింది. ఇక్కడి నిర్మాణాలు భారతదేశ వ్యాప్తంగా ఉన్న చరిత్రకారులను విశేషంగా ఆకర్షిస్తాయని, డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. వరుసగా 400 రోజులను ఛాలెంజ్ గా తీసుకొని, ప్రతిరోజూ ఒక కొత్త విషయాన్ని తెలియజేస్తూ, ఆ క్రమంలో తన జట్టు సభ్యులైన కుంజ రాజ్ కుమార్, వినయ్ గోలితో కలిసి పాల్వంచ మండలం మండలంలో విశేషంగా పరిశోధించారు. మామిడిగూడెం నిర్మాణాలు సామాన్య పూర్వ సంవత్సరం 2000 నుండి సామాన్య సంవత్సరం 500 సంవత్సరాల మధ్య కాలం నాటివి. దాదాపుగా ప్రతి సమాధి ముందు ఒక మానవ కృత శిల్పం, ఒక నీటి తొట్టి, అక్కడక్కడ ప్రత్యేక నిర్మాణంతో కూడిన మూడు అడుగుల ఎత్తైన ఒక శిలపై చిన్న రోలు ఉంది. కొన్ని సమాధులలో నేటికీ పొడవైన రాతి తొట్లు ఉన్నాయి. ఇన్ని విశేషాలతో కూడిన నిర్మాణాలు తెలంగాణలో ఇప్పటివరకు మరెక్కడా కనిపించలేదు. మామిడిగూడెంలోని రెండు గుట్టల మధ్య గుండా నిరంతరం ఒక నీటి పాయ ప్రవహిస్తుంది. ఒక వైపు ఎత్తైన గుట్ట ఉండగా, మరొక వైపు ఏటవాలుగా ఉన్న గుట్ట ఉంది. ఈ గుట్ట పైన వందలాది డాల్మెన్ సమాధులు ఉన్నాయి. గుట్ట ఉపరితలాన ఉన్న శిలలను రాతి పలకలుగా తొలిచి ఈ నిర్మాణాలు చేశారు. ఇక్కడే సామాన్య పూర్వ సంవత్సరం ఐదువేల సంవత్సరాల కిందటి సూక్ష్మరాతి పనిముట్లు పరిశోధకులకు లభించాయి. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన దామరవాయి సమాధులలో కేవలం కొన్ని సమాధులు, రెండే రెండు మానవాకృత శిలలు ఉండగా, మామిడిగూడెంలో వందలాది డాల్మెన్ నిర్మాణాలు, మానవాకృత శిల్పాలు ఉన్నాయి. మామిడిగూడెంను సందర్శించి, ఈ ప్రాంతాన్ని పురావస్తు రక్షిత ప్రాంతంగా గుర్తించాలని డిస్కవర్ రెడ్డి రత్నాకర్ రెడ్డి పురావస్తు శాఖ వారిని కోరారు.

# శ్రీ మద్విరాట్ వీర బ్రహేంద్ర స్వామి కళ్యాణం ఆరాధన మహోత్సవం...

● పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26:**భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం రోజు భువనగిరి పట్టణంలోని నల్గొండ చౌరస్తా వద్ద గల హనుమాన్ దేవాలయం ఆవరణలోని బ్రహ్మంగారి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మద్విరాట్ వీర బ్రహేంద్ర స్వామి కళ్యాణం,ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు , భక్తులతో కలిసి మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ప్రజల శ్రేయస్సు , ప్రాంత అభివృద్ధి కోసం స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ వేడుకలో భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ , భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , కౌన్సిలర్లు , మండల ప్రజా ప్రతినిధులు , స్థానిక నాయకులు , ఆలయ నిర్వాహక కమిటి సభ్యులు , భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉద్దాన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన కామ్రేడ్ రెయ్యి భీమన్న

● బొడ్డపాడులో జరిగిన భీమన్న సంతాప సభ





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** ఉద్దాన ప్రాంతము లో జరిగిన ఉద్యమాల్లో చురుకైనా పాత్ర పోషించిన కామ్రేడ్ రెయ్యి భీమన్న అని వక్తలు కొనియాడారు. పలాస మండలము బొడ్డపాడు గ్రామము లో అమరుడు రెయ్యి భీమన్న సంతాప సభ జరిగింది.. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షపాతి, ప్రజా పోరాటాలలో అలుపెరగని కామ్రేడ్ రేయ్యి.భీమన్న సంస్మరణ సభ బొడ్డపాడు అమరవీరుల స్మారకమందిరంలో దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా కమిటీ నాయకత్వంలో జరిగింది. ఈ సంస్మరణ సభకు దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకులు సాలిన వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఈ సభలో ప్రగత శీల కార్మిక సమైక్య జిల్లా అధ్యక్షులు పుచ్చ. దుర్యోధన ,ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల. వినోద్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పత్తిరి. దానేష్, అమరుల బంధుమిత్రుల సంఘం బాధ్యులు జోగి. కోదండరావ్ , తామాడ త్రిలోచన, పాపయ్య, గంగయ్య మాట్లాడారు సంఘ బాధ్యులు సాలిని వీరాస్వామి మాట్లాడుతూ రెయ్యి భీమన్న శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం బాతు పురం గ్రామంలో రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి తన చుట్టూ ఉన్న గ్రామాల్లో విప్లవ రాజకీయాలు ప్రజలని చైతన్యవంతం చేస్తున్న దశను పరిశీలించి అటువైపు ప్రయాణం చేశాడు. ఆ క్రమంలోనే తన గ్రామంలో అనేకమంది ఉద్యమాల వైపు ప్రయాణమయ్యారు అలా మొదలైన తన జీవితం ప్రజా ఉద్యమాలలో ప్రజాసంఘాలలో చురుకైన పాత్ర పోషించిన ఘనత భీమన్నకే దక్కుతుంది ముఖ్యంగా దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం సంఘం ఏర్పడినప్పటినుంచి ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అలాగే జిల్లా అధ్యక్షుడిగా గొప్ప పాత్ర పోషించారు. తను చనిపోయే వరకు దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. ప్రధాన వక్తలు మాట్లాడుతూ నేడు దేశంలో మత ఫాసిస్టు శక్తులు రాజ్యమేలుతూ దేశంలో ప్రశ్నిస్తున్న వారిపై దాడులు అక్రమ అరెస్టులు బూటకపు ఎన్కౌంటర్లు జరుపుతూ సామ్రాజ్యవాద కార్పోరేట్ల అనుకూల విధానాలు దేశంలో ప్రవేశపడుతున్నారు. వాళ్ళ పక్షాన నిలబడిన దేశ ప్రజలపై దాడులు చేస్తున్నారు. దేశంలో అన్ని రంగాలలో సంక్షోభం ఉన్నది. వాటికి పరిష్కార మార్గాలు వేతకట్లేదు. ఓట్లు సీట్లు తప్ప ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారు. మహిళా బిల్లు చట్టమై ఉన్న దాన్ని అమలు చేయటానికి చిత్తశుద్ధి లేదు. మణిపూర్ లో జాతుల మధ్య ఘర్షణను అక్కడ స్త్రీలపై అణిచివేతను కనీస భద్రత కల్పించకుండా మహిళల పక్షమని మాట్లాడడం విడ్డూరంగా ఉంది జిల్లాలో అనేక సమస్యలు ఉన్న నాటికి పరిష్కార మార్గం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర అజెండా లేదని వక్తలు అభిప్రాయపడ్డారు వంశధార నదీ జలాల కార్గో ఎయిర్పోర్ట్ జీడిపిక్కల గిట్టుబాటు ధర థర్మల్ విద్యుత్ ప్లాంట్లు ఇతర అనేక అంశాలపై వక్తలు విమర్శనాత్మకమైన విశ్లేషణలు చేశారు వీటి పరిష్కారం కై కామ్రేడ్ రెయ్యి .భీమన్న జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాలలో తన వంతు కృషి చేశారు అని రొయ్య భీమన్న త్యాగాలను వక్తలు కొనియాడారు ఈ సభలో వివిధ ప్రజా సంఘాలు ప్రజాస్వామిక వాదులు మహిళలు రైతులు పాల్గొని సంస్మరణ సభను విజయవంతం చేశారు...

# భూమి లేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి

● బిజెపి మండల అధ్యక్షుడు సుధాకర్ డిమాండ్



**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 26:** భారతీయ జనత పార్టీ దళిత మోర్చా మండల కార్యవర్గ సమావేశం దళిత మోర్చా మండల అధ్యక్షులు గుండెపోగు క్రాంతి అధ్యక్షుతన జరిగిన సమావేశం కొత్త కొత్తూరు లో జరిగింది ఈ సమావేశానికి ముఖ్యం అతిధిగా బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ హాజరు కావటం జరిగింది. ఈ సందర్బంగా సుధాకర్ మాట్లాడుతు భూమి లేని దళితులకు 3 ఎకరాల భూమి ఇవ్వాలని అదేవిదంగా బ్యాంక్ తో సంబంధం లేకుండా ఎస్సీ కార్పొరేషన్ ధ్వరా నిరుపేద దళితులకు 5లక్షలు ఋణం ఇవ్వాలని ప్రభుత్వం ని కోరారు, నిరుపేద ఇల్లు లేని దళితులకు ఇళ్ల స్థలం కేటాయించి ప్రభుత్వం ఇల్లు కేటాయించాలి దళితుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, దళిత మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగుండ స్వామి దాసు, టీ సతీష్, కె నాగరాజు, ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జావిద్ హబీబ్ సెలూన్ ప్రారంభించిన ప్రభుత్వ విప్...

● ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేగూరి మల్లేశం హైదరాబాద్ నగరంలోని మల్లాపూర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన జావిద్ హబిబ్ సెలూన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు , డీసీసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అయిలయ్య ఆదివారం రోజు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఇలాంటి వ్యాపార సంస్థలు స్థాపించటం అభినంద నీయమని పేర్కొన్నారు. స్థానికులకు నాణ్యమైన సేవలు అందించడంలో ఈ సెలూన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కలెక్టరేట్లో ఘనంగా వాసవి మాత ఉత్సవాలు...

● జ్యోతి ప్రజ్వలన గావించిన అదనపు కలెక్టర్ భాస్కరరావు.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో వైశాఖ శుక్ల పక్ష దశమి ఆదివారం రోజు వాసవి మాతా జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా యువజన క్రీడాల అధికారి ధనంజనేయుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు జ్యోతి ప్రజ్వలన గావించి , పూల మాలతో అమ్మ వారికీ అలంకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల అభ్యర్థన మేరకు వాసవీ మాత జయంతిని "వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి" జయంతి రాష్ట్ర పండుగగా గుర్తించింది. ఈ నిర్ణయంతో 26 ఏప్రిల్ 2026 న తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వాసవి దేవాలయాలు , ఆర్య వైశ్య సత్రాలలో ప్రభుత్వ లాంఛనాలతో వేడుకలు జరగుతున్నాయని తెలియ జేశారు. జిల్లా యువజన , క్రీడాల అధికారి ధనంజ నేయులు మాట్లాడుతూ ప్రతి ఏటా 'వైశాఖ శుక్ల పక్ష దశమి' రోజున వాసవీ మాత జయంతి అని దీనిలో భాగంగా ఈ సంవత్సరం వాసవీ మాత పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహిస్తునామని వాసవీ మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య వాసవి సంఘం అధ్యక్షులు మహేష్ , జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ , వాసవి సంఘం రీజినల్ సెక్రటరీ ఎ. రమేష్ , వాసవి సంఘం సెక్రటరీ హనుమంత రావు , వాసవి మెంబర్లు పసుపునూరి మనోహర్ , వెంకటేశ్వర్లు , కృష్ణమూర్తి , శ్రీనివాస్ , సోమన్న , రాజశేఖర్ సిబ్బంది మురళి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రోడ్ల కి ఇరువైపులా ఉన్న కంపచెట్లు తొలగింపు



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 26 గరిడేపల్లి:** మండలం సర్వారం గ్రామపంచాయతీ పరిధిలో గల అంతర్గత రహదారుల కు ఇరుపక్కల గల కంపచెట్లు సర్వారం నుండి కీతవారిగూడెం వెళ్లే రోడ్డు లో ప్రమాదకంగా ఉన్నా మూల మలుపులు వద్ద కంపచెట్ల ను JCB సహాయం తో తొలిగిస్తున్న సర్వారం గ్రామ సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వారావు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల పద్మ నాగిరెడ్డి కార్యదర్శి నాగరాజు తీరపయ్య దుర్గయ్య వెంకటేశ్వర్లు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారుద

# పాస్టర్ ఊటుకూరిజాన్ సుధాకర్ రావు కు ఘన సన్మానం

● కార్యక్రమం లో పాల్గొన్న సెవెంత్ డే అడ్వెంటిస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఎంజీ రావు డాక్టర్ చిట్టిబాబు





సెక్షన్ ఆఫ్ సెవెంత్ డే అడ్వెంటిస్ట్ ఖమ్మం అధ్యక్షులు పాస్టర్ ఎంజి రావు డాక్టర్ చిట్టిబాబు కోశాధికారి రాజా చార్లెస్ సునీల్ వివిధ పాస్టర్లు పాస్టర్ డేవిడ్ రాజ్ ,పాస్టర్ ఏలియా ,నక్క ఏలియా ,బంక యాకోబు కుమార్ రాజ్ మధు ఊటుకూరి రాజేష్ కుమార్ సంఘ పెద్దలు పాల్గొన్నారు

**ఖమ్మం టౌన్ ప్రతినిధి మన ప్రజావాణి ఏప్రిల్ 26** ఖమ్మం జడ్పీ సెంటర్ ఐదో ప్రజాపరిషత్ మీటింగులు ఈస్ట్ తెలంగాణ సెక్షన్ ఆఫ్ సెవెంత్ డే అడ్వెంటిస్ట్ వారి ఆధ్వర్యంలో పాస్టర్ ఊటుకూరి జాన్ సుధాకర్ రావు కి సన్మానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో జాన్ సుధాకర్ రావు దంపతులు మాట్లాడుతూ ఈ సన్మానం చేయటం మాకు ఎంతో సంతోషకరంగా ఉంది .ఎన్నో సంవత్సరాల నుండి సేవ చేస్తున్నందుకు మా జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు మాకు సన్మానం చేయటం సంతోషం గా ఉండదని జాన్ సుధాకర్ దంపతులు అన్నారు. ఎన్ఎస్పి క్యాంప్ జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో దేశంలో శాంతి సమాధానము కరుణ వాత్సల్యత మనుషుల మధ్య ప్రేమ అభిమానాలు ఉండాలని కోరారు. ఈస్ట్ సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ సెవెంత్ డే అడ్వెంటిస్ట్ అధ్యక్షులు ఐజాక్ కుమార్ పిలుపునిచ్చారు దేశ ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమ నిర్వాహకులు ఈస్ట్ తెలంగాణ

# ముస్తాబాద్‌లో అంగరంగ వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

● పట్టణ అధ్యక్షులు కూర సంతోష్ ఆధ్వర్యంలో వేడుకలు.



**ముస్తాబాద్ /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత ఉత్సవమూర్తితో పట్టణ పురవీధులలో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర సంతోష్‌తో పాటు వైశ్య ప్రముఖులు పప్పుల శ్రీకాంత్, కూర బిక్షపతి, గందె చంద్రం,దొంతుల శ్రీనివాస్, దినేష్,గందె రమేష్, బండారి సత్తయ్య, ఉప్పల చంద్రం, నార్ల శ్రీనివాస్,బొందుగుల శ్రీనివాస్, కూర నగేష్, మురికి వెంకటేశం, రాజూరి పెంటయ్య, కాసనగట్టు అంజయ్య, గందె రవి, గంప సుధాకర్, మేడిశెట్టి సోమరాజు,పడమటింటి శంకరయ్య, నార్ల సతీష్, ఉప్పల అనిల్,కోటగిరి సతీష్, బండారి రమేష్, బొందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య మహిళలు, యువజన సభ్యులు, వైశ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మారుమూల గిరిజన గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె




**అశ్వారావుపేట,ప్రజావాణి న్యూస్, ఏప్రిల్ 26:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం ఉదయం దమ్మపేట మండలంలోని మారుమూల కొండరెడ్ల గిరిజన ప్రాంతాలైన పూసుకుంట, కట్కూరు గ్రామాలలో పర్యటించారు. ఈసందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పరిశీలించారు. తదనంతరం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాట్ల రాజి రెడ్డి, ఉపసర్పంచ్ కోండ్రు బాబురావు, మడకం రాజేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పరుగులో 5వ వార్డులో దూసుకుపోతున్న మెంబర్ దయ్యాల లక్ష్మీ రంజిత్




**జమ్మికుంట ఏప్రిల్ 26( ప్రజావాణి):** ఇల్లందకుంట గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని 5వ వార్డులో కొత్త బోర్ మోటార్‌ను గ్రామపంచాయతీ నిధులతో విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బోర్ మోటార్ ద్వారా ఆ ప్రాంత ప్రజలకు నిరంతరంగా శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది గతంలో నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా మారనుందిగ్రామ ప్రజల సౌకర్యార్థం వారి అవసరాలను ముందుగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం గ్రామపంచాయతీ యొక్క ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పాన్ని మరోసారి గ్రామపంచాయతీ స్పష్టంగా తెలియజేసింది. ఈ సందర్భంగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూసహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా సురేష్ 5వ వార్డు మెంబర్ దయ్యాల లక్ష్మి రంజిత్ పాల్గొన్నారు అలాగే వార్డు ప్రజలు పల్లెర్ల శ్రీకాంత్ పెద్ది శంకర్ దంసాని శ్రీదర్ కాచు రాజయ్య,సాని సంపత్ కమల్ల కొమురయ్య పెద్ది శివ తదితరులు పాల్గొన్నారు

# నాగరాజు రెడ్డి పదవీ విరమణకు ఘన వీడ్కోలు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 26** చౌడేపల్లి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించిన నాగరాజు రెడ్డి ఆదివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి నిజమైన అర్థంలో పదవీ విరమణ ఉండదని,గురువు జీవితాంతం విద్యార్థిగానే కొనసాగు తాడని పేర్కొన్నారు. నాగరాజు రెడ్డి తన సేవా కాలంలో పాఠశాల అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకువచ్చి,విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అదేవిధంగా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో ఎలాంటి విభేదాలు లేకుండా సంయమనం తో వ్యవహరించి, అందరి శ్రేయస్సును కోరిన వ్యక్తిగా ఆయన నిలిచిపోతారని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల పట్ల చూపిన మమకారం, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు రెడ్డిని సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ కమిటీని అధ్యక్షులుగా మారేపల్లి అజయ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నిక

● ధర్మారం 1, 2 వార్డుల్లో అంబేద్కర్ విగ్రహ కమిటీ ఏర్పాటు




**జమ్మికుంట ఏప్రిల్ 26 (ప్రజావాణి):**జమ్మికుంట పరిధిలోని ధర్మారం 1 2 వార్డుల్లో అంబేద్కర్ విగ్రహ కమిటీని ఏర్పాటు చేశారుఈ కార్యక్రమం కౌన్సిలర్లు పోలు బిక్షపతి వేణు రావు ఆధ్వర్యంలో నిర్వహించారుఈ కమిటీకి అధ్యక్షుడిగా మారేపల్లి అజయ్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా కిరణ్ రావు సంపత్ ఎండి సలీం శనిగరపు వీరస్వామి నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్.రాజశేఖర్ కోశాధికారిగా జనార్ధన్ ముస్తఫా బాధ్యతలు స్వీకరించారు ప్రచార కమిటీ కార్యదర్శిగా బండి ప్రభాకర్.సమ్మిరెడ్డి నియమించగాకమిటీ సభ్యులుగా సముద్రాల క్రాంతి కుమార్ నాగరాజు అరుణ్ కుమార్ మారేపల్లి అంజి రావుల మధు మేడి మహేందర్.నెల్లి అశోక్ తలగంపరాజు సముద్రాల విజయ్ అక్బర్ బాషా తదితరులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలను గ్రామ స్థాయిలో మరింతగా విస్తరించేందుకు ఈ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

# చౌడేపల్లిలో మృత్యుంజయేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 26** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న పార్వతీదేవి సమేత శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా కొనసాగాయి. శాలివాహన శకం 1675 (క్రీ.శ. 1753)లో పుంగనూరు జమీందారు శ్రీ ఇమ్మడి చిక్కరాయల వారిచే నిర్మించబడిన ఈ దేవాలయం భక్తుల కోర్కెలను నెరవేర్చే క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి పలు రకాల పుష్పాలతో అంగరంగ వైభవంగా పుష్పాలంకరణ నిర్వహించారు. అనంతరం ఇత్తడి నంది వాహనంపై స్వామివారిని ఊరేగింపుగా తీసుకెళ్లగా గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ వాహన సేవ నాగిళ్ళ రామనాథ్ వారి కుమారులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.ఊరేగింపు సందర్భంగా ప్రతి ఇంటి వద్ద భక్తులు నారికేళ ఫలపుష్పాదులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేటి ఉభయదారులైన నాగిళ్ళ రామనాథ్ కుటుంబ సభ్యులు ఇంటింటికీ లడ్డూ ప్రసాదం పంపిణీ చేయడంతో పాటు భక్తుల క్షేమ సమాచారాన్ని కూడా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీ యెస్. రాజశేఖర్ దీక్షితులు చేతుల మీదుగా పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా నిర్వహించబడ్డాయి. అనంతరం చెన్నారాజ శెట్టి, దొరస్వామి నాయుడు తదితరులు కలిసి శ్రీ యెస్. రాజశేఖర్ దీక్షితులను సన్మానించి, గ్రంథాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

● శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**దమ్మపేట,ప్రజావాణి న్యూస్, ఏప్రిల్ 26**దమ్మపేట మండల కేంద్రంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అమ్మవారి జయంతిని రాష్ట్ర పండుగల జాబితాలో చేర్చినందుకు సంఘ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

● అసెంబ్లీ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభు




**జమ్మికుంట ఏప్రిల్ 26 (ప్రజావాణి)** బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం హుజూరాబాద్ నియోజక వర్గ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ ప్రభునాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతొ సత్కరించి స్వాగతించారు అనంతరం బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ తో బోయినపల్లి మండలం రాళ్ల రామన్న పల్లె గ్రామానికి చెందిన ధీమాంత్ కన్నం రఘు సంసరణ సభలో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు దొడ్డి సమ్మయ్య వేల్పుల మల్లేష్ మారపల్లె మొగిలయ్య, మామిండ్ల మల్లయ్య, మంద జగన్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మీడియా కమిషన్ అవసరం: ఏపీడబ్ల్యూజేఎఫ్




**మన ప్రజావాణి మదనపల్లి, ఏప్రిల్ 26:**దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేకంగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయడం ఒక్కటే మార్గమని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాయలసీమ జిల్లాల ఇన్‌చార్జి కె. జయరాజ్ పేర్కొన్నారు. ఆదివారం మదనపల్లిలోని జిటిఆర్ పాఠశాలలో జరిగిన అన్నమయ్య జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ మరియు ఏపీ బీజేఏ (ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా కమిటీ ఎన్నికల అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో విజయవాడ' కార్యక్రమంలో రాష్ట్ర పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, పింఛన్ సౌకర్యం, మెరుగైన వైద్య సేవలు, రైల్వే పాసుల పునరుద్ధరణ, పిల్లలకు ఉచిత విద్య వంటి అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, అక్రిడిటేషన్ల మంజూరులో పారదర్శకత పాటించాలని విజ్ఞప్తి చేశారు. దాడుల నివారణ కమిటీని పునరుద్ధరించి, జర్నలిస్టులకు శిక్షణ తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలిపారు.ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కమిటీ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అన్నమయ్య జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా జి. రమేష్ బాబు (టీవీ5), ప్రధాన కార్యదర్శిగా పి.ఏ. హిదాయతుల్లా (రాజ్ న్యూస్), గౌరవ అధ్యక్షుడిగా బి. మురళీమోహన్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా ఎస్. లోకేష్ (ప్రజాశక్తి) ఎన్నికయ్యారు. వీరితో పాటు 9 మంది ఉపాధ్యక్షులు, 9 మంది సహాయ కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కే. మంజునాథ్, కే. మోహన్ తెలిపారు.
అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ బీజేఏ -- ఎలక్ట్రానిక్ మీడియా) జిల్లా అధ్యక్షుడిగా వి. రెడ్డి ప్రసాద్ (ఎన్‌టీవీ), ప్రధాన కార్యదర్శిగా సి. రమేష్ బాబు (హెచ్‌ఎంటీవీ), యు. శ్రీనివాసులు (హెచ్‌ఎంటీవీ) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు సహా మరికొందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ ఎన్నికల కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా 249 మంది ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యులు హాజరయ్యారు.

# సినీ నటుడు మురళీధర్ గౌడ్ కి ఘనంగా సన్మానం

■ తెలంగాణ నుండి మంచి నటులు రావాలి
■ ప్రతిభ ఉండి కష్టపడే వారికి సినీ రంగంలో మంచి గుర్తింపు
■ నటుడు మురళీధర్ గౌడ్



**జమ్మికుంట ఏప్రిల్ 26 ప్రజావాణి:**ఇటీవల ప్రముఖ సినీ నటుడు మురళీధర్ గౌడ్ షూటింగ్ సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి విచ్చేయడం జరిగింది స్థానిక హుజురాబాద్ పరిసర ప్రాంతమైన మాణిక్యాపూర్ గ్రామంలో ఒక షూటింగ్ సందర్భంగా వచ్చిన మురళీధర్ గౌడ్ ని హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి కథా నాటక రచయిత రావుల పుల్లాచారి తమ ఇంటికి స్నేహపూర్వకంగా ఆహ్వానించారుఈ సందర్భంగా హుజురాబాద్ కు చెందిన కవి రచయిత యుట్యూబర్ పారిశ్రామికవేత్త మంచికట్ల భాస్కర్ మురళీధర్ గౌడ్ ను ఆత్మీయంగా కలిసి బోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణా నుండి మంచి మంచి నటులు ఇంకా రావాలని ప్రతిభ ఉండి కష్టపడే వారికి అనేక అవకాశాలు ఇదివరకు కంటే ఇప్పుడు మెరుగ్గా ఉన్నాయని మురళీధర్ గౌడ్ చెప్పారు. తెలంగాణా ప్రాంతం నుండి వచ్చిన మురళీధర్ గౌడ్ మంచి సక్సెస్ తో ముందుకు పోతున్నందుకు మంచికట్ల భాస్కర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారుతన రచ్చబండ నాటకంలో మురళీధర్ గౌడ్ నటించారని ఆ నాటకం హుజురాబాద్ లో కూడా ప్రదర్శించడం జరిగిందని ఆనాటి విషయాలు రావుల పుల్లాచారి గుర్తు చేస్తూ తన వీలునామా అనే కొత్త నాటక సంకలనం త్వరలో ఆవిష్కరణ చేయబోతున్నాని చెప్పారు. చాలా రోజుల తర్వాత హుజురాబాద్ కు రావడం ఆనందంగా ఉందని మురళీధర్ గౌడ్ తన సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# కార్యకర్తల కోసం నిరంతరం కృషి చేస్తా

● మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి
● తాళ్ళపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ టీ లోకి చేరికలు






**షాబాద్, ఏప్రిల్ 26( ప్రజావాణి):**షాబాద్ మండల పరిధిలోని తాళ్ళపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బాస నర్సింలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,పార్టీ కార్యకర్తలు ఆయనకు స్వాగతం పలికారు.మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, బాస నర్సింలు చేరికతో తాళ్ళపల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం పట్నం అవినాష్ రెడ్డి నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు బాస నర్సింలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, చందన్ వెళ్ళి మాజీ సర్పంచి ప్రభాకర్ రెడ్డి, తిమ్మరెడ్డి గూడ మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని

■ తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ర నిర్వహిస్తున్న కార్యక్రమంలో
■ మున్సిపల్ కార్యాలయంలో జయంతి వేడుకలలో పాల్గొన్న
■ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఏప్రిల్ 26 (ప్రజావాణి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక హోమంలో పాల్గొని అమ్మవారికి పట్టు చీరలు సమర్పించి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు కోమట్ల కుల దేవత కోమట్ల ఆరాధ్య దైవం కోమట్ల ఇంటర్ పుట్టిన ఆడబిడ్డ ఆదర్శప్రాయురాలు వీరనారి అని తెలుపుతూ అమ్మవారి ఆశయాలకు జమ్మికుంట పట్టణ ప్రజలుపరిసర ప్రాంత ప్రజలు అమ్మవారి ఆశయ సాధనలో వారి సేవలో కృపా పాత్రులై ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బచ్చు మాధవి శివశంకర్.చందరాజు స్వామి శెట్టి అఖిలాండం రాజేందర్ ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# చీకోడ్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

● అర్హులైన ప్రతి లబ్ధిదారులకు న్యాయం జరిగేల ప్రభుత్వం కృషి.



**ముస్తాబాద్ /ప్రజావాణి** పేదల సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్ చీకోడ్ గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్ధిదారులు ఎనగందుల శ్రీహిత-శ్రీకాంత్, సుంచు శ్రీదేవి-ఇశ్వర్ తమ నూతన ఇండ్లలో గృహప్రవేశ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, చీకోడ్ సర్పంచ్ బొమ్మెనా ఆంజనేయులు, మండల ఉప సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి, ఉప సర్పంచ్ రంజిత్ కుమార్, గ్రామ శాఖ నాయకులు కొప్పు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కరెడ్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణా రెడ్డి, బద్దిపడిగా అనిల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భాను,నాయకులు మీరుదొడ్డి భాను, డిష్ కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి సాయి, అడ్వకేట్ వాతపు మౌళి, సుంచు రాజు సార్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంగారెడ్డిలో తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి





**మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్26 సంగారెడ్డి:**సంగారెడ్డి పట్టణంలో వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ కలెక్టరేట్ మీదుగా పాత బస్టాండ్ నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. జై వాసవి జై జై వాసవి.. అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణం చదివారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని జరిపించారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో కలెక్టర్ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కార్యాలయం సూపరింటెండ్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూర్ణచందర్, కార్యదర్శి నామా భాస్కర్, వాసవి మహా సంస్థాన్ కోశాధికారి జూలకంటి మల్లేశం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పుల్లూరి ప్రకాష్, చందా శ్రీధర్ ఇరుకుల ప్రదీప్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం పాల్గొన్నారు.

# ఘనంగా సెలెస్టియల్ ఫీస్టా-2కే 26

- విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి
- అంకిత భావం, వృత్తి నిబద్ధత తో పనిచేసే యాజమాన్యం.
- ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన సెలెస్టియల్ హై స్కూల్.
- మండల విద్యాధికారి దూస రఘుపతి, బుర్ర రాధకృష్ణ ప్రసాద్






**రాజన్న సిరిసిల్ల /ప్రజావాణి :**సిరిసిల్ల పట్టణంలోని సెలెస్టియల్ హైస్కూల్లో అంకితభావంతో,వృత్తి ని బద్ధతతో పనిచేసే యాజమాన్యం సిరిసిల్లలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందిన సెలెస్టియల్ స్కూల్ అని మండల విద్యాధికారి దూస రఘుపతి అన్నారు.స్థానిక అశోక్ నగర్ లోని సెలెస్టియల్ హై స్కూల్ 16వ వార్షికోత్సవాన్ని కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సెలెస్టియల్ ఫీస్టా-2కే 26 పేరుతో ఘనంగా నిర్వహించారు.

ముందుగా కార్యక్రమ ప్రారంభంలో భాగంగా చదువుల తల్లి సరస్వతి దేవికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల మండల విద్యాధికారి దూస రఘుపతి,38వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల స్వప్న మోటివేటర్ కృపాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దూస రఘుపతి మాట్లాడుతూ ... హై స్కూల్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అన్ని ప్రైవేట్ స్కూల్లలో ఒక ప్రత్యేకమైన స్కూల్ గా సెలెస్టియల్ హై స్కూల్ అని అన్నారు. అంకితభావంతో వృత్తినిబద్ధతతో పనిచేసే యాజమాన్యం, ఉపాధ్యాయులు గల పాఠశాల అని అన్నారు. స్కూల్ స్థాపించిన నుండి ఇప్పటివరకు 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న పాఠశాలగా అభివర్ణించారు.

**38వ వార్డ్ కౌన్సిలర్ స్వప్న మాట్లాడుతూ**

.. విద్యార్థులు సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా మొబైల్ ఫోన్ వాడకుండా చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదవాలన్నారు. తల్లి దండ్రుల కళలను నెరవేర్చాలని సూచించారు.

**కరస్పాండెంట్ రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ**

.విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత అభ్యసించి కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేసే వారు భారత పౌరులుగా ఎదగాలన్నారు.

అకాడమిక్ హౌస్ టాపర్లకు, 100శాతం అటెండెన్స్ టాపర్లకు, పాటల పోటీలలో ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా క్లాసికల్ సాంగ్స్, ఫోక్ సాంగ్స్, భరతనాట్యం, డిస్కో సాంగ్స్ పై సుమారు 200 మందికి పైగా విద్యార్థులు నృత్యాలు చేస్తూ చూపరులను అలరించారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాధా కృష్ణ,వైస్ ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సుమారు వెయ్యి మందికి పైగా తల్లిదండ్రులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదింటి కల నెరవేరింది - భీమ్ భరత్ గారు

- ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన:చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు




**షాబాద్// ఏప్రిల్ 26 (ప్రజావాణి):**ఈరోజు షాబాద్ మండలం బోడంపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఈరోజు ఘనంగా ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడైనా ఏనాడైనా పేదల పక్షాన ఉంటుందని పేదల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లను మంజూరు చేస్తూ పేదల పక్షాన దేవునిలా నిలబడి పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు..ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య గారు మరియు వార్డ్ సభ్యులు శ్రీనివాస్ నర్సింలు ఆనంద్ మల్లేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య గారు షాబాద్ మాజీ సర్పంచ్ రవీందర్ గారు, వెంకటరెడ్డి గారు, మన్మర్రి సత్యం , మద్దూరి మల్లేష్ గారు , , గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ , నవీన్ , వెంకటేష్ గారు , రఫిక్ గారు ఎండి ఇబ్రహీం గారు కోరే చిన్నయ్య గారు జంగయ్య గారు, ఉదరి యాదయ్య గారు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

# ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు మృతి.



**రేగొండ ఏప్రిల్ 26( ప్రజావాణి):-**ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు మృతి చెందిన ఘటన కొత్తపల్లిగోరి మండల పరిధిలోని పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై చలివాగు వద్ద జరిగింది.రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన సుంకరి రవీందర్ (45) ఆదివారం పరకాలలో బంధువుల పెళ్లి ఉండగా ద్విచక్ర వాహనంపై వెళ్ళాడు. పెళ్లికి హాజరై తిరిగి ఇంటికి వస్తుండగా చలివాగు వద్ద భూపాలపల్లి నుండి పరకాలకు వెళ్తున్న బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో రవీందర్ కు తీవ్ర గాయలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య రామ, కుమారుడు అజయ్,కూతురు వర్షిణి ఉన్నారు..భార్య రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి గోరీ ఎస్సై సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు



**రాయికల్;ఏప్రిల్ 26 (ప్ర జా వా ణి )ద:**రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు కన్నుల పండువగా జరుపుకున్నారు. గౌడ శెట్టి ముత్యంపేట నర్సాగౌడ్ తన బృందం చే ఘనంగా నిర్వహించారు.మహిళలంతా బోనం వండుకొని నెత్తిపై పెట్టుకుని పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగుతూ పోచమ్మ అమ్మవారికి తమ పిల్లలను కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు జవ్వాజి నర్సాగౌడ్,కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు,కౌడిన్య యూత్ సభ్యులు, మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకకు హాజరైన జల్లి సర్పంచ్ యాట సుధాకర్



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజావాణి)**:మండల పరిధిలోని జల్లి గ్రామం జల్లి తండాకు చెందిన జరుపుల చందన - అనిల్ ల వివాహ మహోత్సవం ఆదివారం వేడుకగా జరిగింది. ఈ వివాహ వేడుకకు జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివాహ బంధంతో ఒక్కటైన చందన, అనిల్ లు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మెరుగు బాబు, వార్డు మెంబర్ రఘుపతి కూడా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ వేడుకలో పోలిశెట్టి చిట్టిబాబు, ఎండి నిజం, కొర్ర మోహన్, జరుపుల ప్రవీణ్, బానోత్ జాత్రు, జరుపుల స్వామి, రమేష్, కొర్ర బద్రు, జరుపుల వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య కన్యకులకు బహుమతి ప్రధానం



**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 26**చౌడేపల్లి పట్టణములో బజారు వీధిలోని కన్యకపరమేశ్వరి దేవస్థానము నందు వాసవి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆర్య వైశ్య కన్యకులకు బహుమతి ప్రధానము చేశారు పై కార్యక్రమమునకు ఆర్థిక సహాయము రాచమడుగు శ్రీలక్ష్మి అందించారు. సంవత్సరములో వచ్చు 52 శుక్రవారం లో ఎక్కువ శుక్రవార ములు దేవాలయముకు వచ్చిన మహిళలకు బహుమతి ప్రధానం ఆర్యవైశ్య మహిళా మండలిచే అందజేశారు. సాయంత్రం ఆర్యవైశ్య మహిళా మండలిచే అమ్మవారి జీవిత చరిత్ర పారాయణం చేశారు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు ఇసా నాగలక్ష్మి కార్యదర్శి చంద్రకళ. కోశాధికారి నిర్మలాదేవి మరియు సభ్యులు ఆర్యవైశ్య మహిళలు పై కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి



**రాయికల్: ఏప్రిల్ 26 (ప్రజావాణి):**రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం రాయికల్ మండలంలోని భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ త్వరగా వరి ధాన్యం కొనుగోలు పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈవో రవితేజ, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, మంత్రి కొమురయ్య,ముత్యంరెడ్డి, రైతులు రాజేందర్ రెడ్డి, రాజారెడ్డి, చిట్టి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధువు వరులకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 ప్రజావాణి** మండలంలోని బోజేర్వు గ్రామంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ యాదవ్ - స్వప్న దంపతుల కుమార్తె అఖిల వివాహం కోటితో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి, కొత్త దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ యాదవ్, స్థానిక సర్పంచ్ యాట సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డల బిక్షపతి,మాజీ సొసైటీ డైరెక్టర్ ముసుకు ఐలయ్య, నాలుగోవ వార్డు మెంబర్ ఇట్టబోయిన రాజు, ఉప సర్పంచ్ పెద్దబోయిన ఎల్లయ్య, పిండి నాగరాజు, గ్రామ నాయకులు బిక్షపతితో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

- గ్రామగ్రామాన పార్టీ జెండాలను ఆవిష్కరించాలి
- మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న పిలుపు



**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజావాణి):**భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఏప్రిల్ 27న మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.?ఉదయం 8గంటలకు మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ గద్దెలకు రంగులు వేసి, సిద్ధం చేసిన అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించాలి.?ఉదయం 9 గంటలకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రధాన వేడుకలు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## యాకూబ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన వన ప్రేమికుడు సమ్మయ్య




**చెన్నారావుపేట ఏప్రిల్ 26 (ప్రజావాణి) :**చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాటోతు యాకూబ్ నాయక్ తండ్రి జాటోతు హార్జ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న అంతర్జాతీయ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆదివారం యాకూబ్ నాయక్ నివాసానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు.?మొక్కల రూపంలో జ్ఞాపకాలు సజీవం,?పరామర్శ అనంతరం హార్జ నాయక్ జ్ఞాపకార్థం వారి ఇంటి ఆవరణలో సమ్మయ్య కుటుంబ సభ్యులతో కలిసి పూల మరియు పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి భౌతికంగా దూరమైనా, మనం నాటే ప్రతి మొక్క వారి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతుందని పేర్కొన్నారు.జీవమున్న మొక్క మీ నాన్న రూపంలో ఎప్పటికీ బ్రతికే ఉంటుంది. మొక్కలు మానవ జీవనశైలిలో అంతర్భాగం కావాలి. పర్యావరణ పరిరక్షణతో పాటు, ఇలాంటి స్మృతి వనాలు మనసుకి ప్రశాంతతను ఇస్తాయి అని సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యాకూబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుంది -ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,ఏప్రిల్ 26:**పరిగి పట్టణంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాసవి మాత జయంతిని ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం తరఫున ఆర్యవైశ్యులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదేవిధంగా పరిగి మునిసిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నామని,పరిగి నియోజకవర్గానికి నాలుగు వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.వాసవి మాత జయంతిని అధికారికంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కి ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,పట్టణ ప్రముఖులు,పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.ం

## దమ్మపేట మండల వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కొరత ఆదివారం కూడా తీరని వైనం




**దమ్మపేట, ప్రజావాణి న్యూస్, ఏప్రిల్ 26:**దమ్మపేట మండలం వ్యాప్తంగా రెండు రోజుల నుండి పెట్రోల్ మరియు డీజిల్ కొరత కారణం గా మండల ప్రజలు తీవ్ర ఇబందులు పడుతున్నారు.వివరాల్లోకి వెళ్తే ఆయిల్ ట్యాంకర్స్ రాక శనివారం ఉదయం నుండి చాలా చోట్ల పెట్రోల్ బంక్ లు నో స్టాక్ బోర్డు పెట్టి బంక్ లు మూసివేశారు. అత్యవసర పరిస్థితి టైం లో కూడా పెట్రోల్ దొరకడం లేదు అని వాహనా దారులు వాపోతున్నారు. ఆదివారం కూడా అదే పరిస్థితి కొనసాగింది.అతి ముఖ్యం డీజిల్ కోసం రైతులు పడికాపులు కస్తున్నారు.త్వరిత గతినా సమస్య ను పరిష్కరించాలని ప్రభుత్వాని వారు కోరుతున్నారు.

## సిరిపురం ప్రధాన రహదారి దగ్గర చలివేంద్రం ఏర్పాటు.

- సర్పంచ్ గోదారి లక్ష్మీ మహేందర్.



**మంథని. మన ప్రజావాణి.** మంతని మండలం లోని సిరిపురం ప్రధాన రహదారి వద్ద మండుతున్న ఎండలు వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా రహదారిలో ప్రయాణించే ప్రయాణికులకు వ్యవసాయ కూలీలకు దాహార్తి తీర్చేందుకు సిరిపురం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ గోదారి లక్ష్మీ మహేందర్ చలివేంద్రం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈసంపల్లి నారాయణ పంచాయతీ కార్యదర్శి నరేష్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీశైలం దేవస్థానంలోని సాంస్కృతిక కార్యక్రమాలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఏప్రిల్ 26 ( ప్రజావాణి ):**దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (26.04.2026) వందన డాన్సు అకాడమీ, తాడిపత్రి, అనంతపురం జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది ఈ కార్యక్రమములో గణేశతాళం, శివస్తుతి, జతిస్వరం, శివతాండవం తదితర గీతాలకు మైత్రి, నవ్య, నిహారిక, సౌమ్య, రవిచంద్రిక, వినయశ్రీ, భావజ్ఞ, ఆరాధ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ రాజరాజేశ్వర భరత కళాసేవా సమితి, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, నటరాజకౌత్వం తదితర గీతాలకు హర్షిత, భవ్య, భార్గవి, ప్రణీత, వల్లభ, శ్లోక, శ్రావణి, తేజస్విని, సంజన, సింధు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నది

## ప్రతిపక్ష వైఎస్సార్ పార్టీ నుంచి అధికార తెలుగు దేశము పార్టీలోకి భారీ ఎత్తుగా చేరికలు జరిగాయి..

- 3వందలు కుటుంబాలు వైసీపీ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరాయి..
- మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు స్వ గ్రామము నుంచి వందకు పైగా వైసిపి పార్టీకు చెందిన కుటుంబాలు తెలుగు దేశము లో చేరారు..
- తెలుగుదేశం కండువాతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే గౌతు శిరీష






**పలాస ప్రజావాణి ప్రతినిధి** రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలు దృష్ట్యా పలాస నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ ముందస్తు ఎన్నికల కోసం చర్యలు తీవ్రతరం చేశారు. ఇందులో భాగంగా పలాస నియోజకవర్గం లోని వజ్రపు కొత్తూరు మండలం లోని దేవునల్తాడ గ్రామం నుంచి వందకు పైగా వైసిపి పార్టీ కు చెందిన కుటుంబాలు తెలుగు దేశము పార్టీ లో చేరాయి. మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు స్వగ్రామం నుంచి వైసిపి పార్టీ కు చెందిన సుమారు వంద కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి.. పార్టీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానించి పసుపు కండువా కప్పిన స్తానిక ఎమ్మెల్యే గౌతు శిరీష..అలాగే వైసిపి పార్టీ కు చెందిన మరో రెండు వందలు కుటుంబాలు తెలుగు దేశము పార్టీ లో చేరారు.పలాస నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.వజ్రపుకొత్తూరు మండలం, కొత్తపేట పంచాయతీకి చెందిన సుమారు 200 మంది,అలాగే దేవునాల్తాడ మాజీమంత్రి సిదిరి అప్పలరాజు స్వంత గ్రామం నుంచి 100 వైకాపా కార్యకర్తలు ఆదివారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పలాసలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో శిరీష వారందరికీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ..మాజీ మంత్రి అప్పలరాజుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో అప్పలరాజు మా కులస్థుడనే ఉద్దేశంతో ఆయనకు అండగా నిలిచాం. కానీ ఆయన పదవిలో ఉన్నప్పుడు మా కులానికి గానీ, మా గ్రామానికి గానీ ఎలాంటి అభివృద్ధి చేయలేదు" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎమ్మెల్యే గౌతు శిరీష నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చూసి ,ఆకర్షితులమయ్యామని, అందుకే ఆమె నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధమయ్యామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంకు తెలుగు దేశం నాయకులు పిరికర్ల విఠల్ రావు, గొవిందు పాపారావు, పుచ్చ ఈశ్వరరావు, తులే అప్పోజి. పార్టీలో చేరిన ముఖ్యలో గుంటు వాసు, గుంటు బాలక్రిష్ణ, పీత బాలరాజు , మహిళాలు , యువకులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## స్వయంభూ శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానానికి నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకారం



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , ఏప్రిల్ 26:**కమాన్‌పూర్ మండలం లోని స్వయంభూ శ్రీ ఆదివరాహ స్వామి దేవస్థానంలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. జూలపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల దామోదర్‌ను చైర్మన్‌గా ఎంపిక చేయగా, డైరెక్టర్లుగా చాట్ల రాయమల్లు, తాళ్ల భాగ్యశ్రీ-లక్ష్మీనారాయణ, పిల్లి రాజు, సాగి శ్రీనివాసరావు, తిమ్మరాజు గిరిజ-సంతోష్, తీగల రాజయ్య, కుందారపు శంకర్, గాజుల శ్రీనివాస్, బూస శ్రీనివాస్, బొజ్జ సతీష్, అనవేన శ్యామల-సదయ్య, కొంతం శ్రీనివాస్, మల్యాల మల్లేష్ బాధ్యతలు చేపట్టారు.ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాదాచార్యులు ఎక్స్-ఆఫీషియో సభ్యునిగా కొనసాగనున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రమాణ స్వీకారం నిర్వహించారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం చైర్మన్ ముస్త్యాల దామోదర్ మాట్లాడుతూ,"ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన మా ప్రాధాన్యత. పారదర్శక పరిపాలనతో దేవస్థానాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తాము. అందరి సహకారంతో ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రముగా తీర్చిదిద్దడం మా లక్ష్యం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్, కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి గాండ్ల మోహన్, సర్పంచులు బోనగోని సదయ్య, గుమ్మడి శీను, పొనగంటి కుమార్, బంగారి కళ్యాణి, పిల్లి శేఖర్, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, తోట చంద్రయ్య, గంటా వెంకటరమణారెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, శెవ్వ శంకరయ్య తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన చైర్మన్, డైరెక్టర్లను స్థానికులు, శ్రేయోభిలాషులు శాలువాలతో సత్కరించడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది.

## సబితం గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 26,** పెద్దపల్లి జిల్లా సబితం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించబడింది. సుమారు 75 సంవత్సరాల క్రితం గట్టుసింగారం గ్రామం నుండి సబితం గ్రామానికి పెద్దమ్మ తల్లి విగ్రహం ప్రతిష్ఠించబడినట్లు స్థానికులు చెబుతున్నారు. అప్పటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం గ్రామస్థుల ఆనవాయితీగా కొనసాగుతోంది.సబితం గ్రామంలోని ముదిరాజ్ కులస్థులు పెద్దమ్మ తల్లిని తమ ఆరాధ్య దైవంగా భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బోనాల పండుగను మరింత వైభవంగా జరుపుకోవడం ఈ ఉత్సవాల ప్రత్యేకతగా నిలుస్తోంది. ఈ సందర్భంగా నేడు గ్రామంలో భక్తి భావం వెల్లివిరిసింది. పంభాల వారి కొలుపులు, డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్య భక్తులు ఉత్సాహంగా ఊరేగింపుగా సాగారు. అనంతరం పోచమ్మ గుడికి చేరుకుని పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు బోనాలు సమర్పిస్తూ సంప్రదాయ నృత్యాలతో భక్తి పారవశ్యాన్ని ప్రదర్శించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని పండుగను విజయవంతం చేశారు.ఈ బోనాల ఉత్సవాలు గ్రామ ప్రజల ఐక్యతను, సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ భక్తి, ఆనందాలకు ప్రతీకగా నిలిచాయి.

## ఉపాధ్యాయులకు పదోన్నతులతో బదిలీలు చేపట్టాలి

- టిఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్



**రాయికల్! ఏప్రిల్ 26 (ప్రజావాణి):**రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.?ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులతో కూడిన బదిలీల ప్రక్రియను ఎటువంటి జాప్యం లేకుండా జనాభా లెక్కల అనంతరం జూలై మాసంలో చేపట్టాలనీ డిమాండ్ చేశారు. అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారానే విద్యా వ్యవస్థలో మరింత ఉత్సాహంతో పని చేసే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.?రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఖచ్చితంగా ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును మంజూరు చేయాలి.పరిపాలనాపరమైన ఇబ్బందులు తొలగి, విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే ప్రాథమిక స్థాయి నుండే పటిష్టమైన నాయకత్వం అవసరమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ లకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికీ పీఆర్సీ అమలు చేయాలని కోరారు.మే 5న నిర్వహించే జిల్లా కేంద్రంలో తలపెట్టిన నిరహార దీక్షలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టిఆర్ టి ఎఫ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని ఈ సందర్భంగా కటకం రమేష్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లె చిన్నయ్య,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బేతి సాయికృష్ణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అంగడి రవీందర్, రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, నాయకులు రాజ్ కిశోర్, రమేష్,సత్యనారాయణ , నాగభూషణం,సురేష్, మధు మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు మరియు టి ఆర్ టి ఎఫ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:ఏప్రిల్ 26:**పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లయ్య గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా మల్లయ్య గారిని మరియు వారి కుటుంబ సభ్యులను దాసరి మనోహర్ రెడ్డి ఆత్మీయంగా అభినందించారు. కొత్త ఇంటిలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని, కుటుంబ సభ్యులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కొత్త గృహం వారికి శుభఫలితాలు అందించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ తాడిశెట్టి చామంతి శ్రీకాంత్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీష్



గౌడ్, గ్రామ అధ్యక్షుడు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, బంధుమిత్రులు,



శ్రేయోభిలాషులు హాజరై మల్లయ్య కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. గృహప్రవేశ వేడుకను సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి:
- కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 26):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ తెలిపారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 24 వరకు జిల్లాలోని 23 మండలాల్లో నిర్వహించబడనుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. భరత్ మాట్లాడుతూ తక్కువ యూరియాను వినియోగించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అవసరానికి మించిన రసాయనాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతి సమతౌల్యాన్ని పరిరక్షించవచ్చని సూచించారు. పంట మార్పిడి విధానాలను అనుసరించడం ద్వారా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందని వివరించారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను ఎంపిక చేసుకొని సాగు చేస్తే అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాగునీటిని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించగలమని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని వెల్లడించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తల సూచనలను అనుసరించడం ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్ సూచించారు.



# భక్తులతో పోటెత్తిన బోయకొండ

- అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

**మన ప్రజావాణి చౌడేపల్లి ఏప్రిల్ 26** ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వెంకటేశ్వర్లు సతీసమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ



కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో



ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది,అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా, ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురు గా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల సాకారం

**(మన ప్రజావాణి) మందమర్రి రూరల్:- ఏప్రిల్ 26:**రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఆదివారం మండలంలోని పొన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు నల్లెలి వినీత్ – స్రవంతి ల ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసాన్ని అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తుందని, ఇది నిరుపేదలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇటువంటి పథకాలతో సామాన్య ప్రజలకు నిజమైన సంక్షేమం చేకూరుతుందన్నారు. కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేసిన వినీత్ – స్రవంతి దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్లు పథకం లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం పూర్తి చేసి, సకాలంలో బిల్లులు పొందాలని సూచించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ పెంచాల మధు జన్మదినాన్ని పురస్కరించుకొని, కేక్ కట్ చేసి, మిఠాయి తినిపించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాసు సంతోష్ నివాసాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి





తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెంచాల



అమృత – రాయలింగు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నీలయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సేగ్గం వెంకటేష్, ఆదిల్ పేట్ గ్రామ సర్పంచ్ నెండుగురి పున్నం, నాయకులు ఆనంద్, గందె రాంచందర్, కమల మనోహర్ రావు, బేర సమ్మయ్య, వేల్పుల శంకర్, బొజ్జ రాములు, మేకల వంశీ, నీలం రవి, గోసిక వినయ్, భార్గవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ లేకపోతే కవితకు రాజకీయ గుర్తింపు లేదు ఉప సర్పంచ్ తుడుం రాజు



**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని, పత్తిపాక గ్రామంలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..కవిత తన తండ్రి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీని వీడి, కొత్తగా 'తెలంగాణ రాష్ట్ర సేన'(టిఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, ఆమెపై గ్రామ ఉపసర్పంచ్ తుడుం రాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధానంగా 2026 ఏప్రిల్ నెలలో జరిగిన పరిణామాల్లోకవితపై విమర్శించారు.కవిత కాంగ్రెస్ అజెండాతో పనిచేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులపై ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, హరీష్ రావు తెలంగాణ ఉద్యమంలో 2001 నుండి కష్టపడ్డారని, కవితకు ఆయన్ను విమర్శించే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.కవిత పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. లిక్కర్ కేసు సమయంలో పార్టీ ఆమెకు అండగా నిలిచినా, ఇప్పుడు పార్టీని బలహీనపరుస్తున్నారని ఆరోపించారు.ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులను లక్ష్యంగా చేసుకోని,ఆమె ద్వంద్వ ప్రమాణాలను అవలంబిస్తున్నారని, పార్టీని బలహీనపరుస్తున్నారు,ఢిల్లీలో సీనియర్ నాయకులు కేటీ రామారావు,టి హరీష్ రావు ఆమెకు అండగా నిలిచారని గుర్తుచేస్తూ, బీఆర్ఎస్ కార్యకర్తల సహనానికి హద్దులు ఉంటాయని వారు హెచ్చరించారు.

# సీనియర్ పాత్రికేయ మిత్రుడు గన్ను శ్రీనివాస్ కుటుంబ సభ్యులను విమర్శించిన

- సీనియర్ బిజెపి నాయకులు



**జమ్మికుంట ఏప్రిల్ 26( ప్రజావాణి):** హుజురాబాద్ నియోజకవర్గం సీనియర్ పాత్రికేయ మిత్రులు గన్ను శ్రీనివాస్ నిన్న గుండెపోటుతో మరణించడం జరిగిందిగన్న శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి ప్రగాఢ సానుభూతి తెలిపారుశ్రీనివాస్ పత్రిక విలేకరిగా అనేక అంశాల పైన వార్తలు రాస్తూ తక్కువ సమయంలో ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నారని వారు గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ అకాల మరణం తీరనిలోటు అని వారు భావోద్వానికి గురి అయ్యారు అదేవిధంగా వారి కుటుంబానికి డాక్టర్ పంజాల రాజయ్య 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారుఈ కార్యక్రమంలో చల్ పూర్ గ్రామవాసి డాక్టర్.పంజాల రాజయ్య జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ చల్పూర్ మాజీ గ్రామ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాసరెడ్డి ఈటల రాజేందర్ వ్యక్తిగత సహాయకులు నరేందర్ విజయేందర్ రెడ్డి గన్ను రవి గన్ను వినయ్ గన్ను సంపత్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఏప్రిల్ 26**పెగడపల్లి ప్రాంతంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన ఏఎంసీ డైరెక్టర్ విజయ్ భాస్కర్ కుమారుడిని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు.బాధితుడు చికిత్స పొందుతున్న స్థలానికి చేరుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ, అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన యువకుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఏ విధమైన సహాయం అవసరమైనా అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర అధికారిక శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు.

- అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పాలకవర్గం.

**మంథని. మన ప్రజావాణి.** రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది ఈ కార్యక్రమం సందర్భంగా వడ్లాల శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ గారి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా జయంతి వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు అనంతరం శ్రీ మాసవి మాత ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి పాలకవర్గ సభ్యులు వంశీధర్ ఆర్యవైశ్య సభ్యులు మరియు ఇతరులు పాల్గొన్నారు



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**(మన ప్రజావాణి) మందమర్రి: ఏప్రిల్ 26**మండలంలోని గద్దెరాగడి లోగల అమ్మ గార్డెన్లో ఆదివారం నిర్వహించిన మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ – సుమతి ల కుమార్తె మానస్విని – ఆదిత్య మణికంఠ రావ్ ల వివాహ వేడుకలకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలకు తహశీల్దార్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ, సామాజిక ప్రముఖులు హాజరై, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డ వంశీకృష్ణ మాట్లాడుతూ, వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధం అని, వధూవరులు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## గ్రామపంచాయతీ కార్మికున్ని ఆదుకోవాలి



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 26** గరిడేపల్లి మండలం లోని కీతవారిగూడెం గ్రామ పంచాయతీ లో మల్టీ పర్పస్ కార్మికుడిగా పనిచేస్తున్న నకిరేకంటి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన వెంకటయ్యను పమర్శించిన సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ సిఐటియు మండల అధ్యక్షులు కొండ సైదులు ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ వీరబాబు నరసింహ బిల్ కలెక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారు నకిరేకంటి వెంకటయ్య కు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వెంకటయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు కీతవారిగూడెం గ్రామపంచాయతీ నుండి కూడా ఆర్థిక సాయం అందించాలని మానవతా దృక్పథం తో ఆలోచించి గ్రామపంచాయతీ నుంచి తగిన ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు


## మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా దళితరత్న అవార్డు అందుకున్న కాశమొల్ల కృష్ణ



**మేడిపల్లి ఎప్రిల్ 26 ( మన ప్రజావాణి)**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భం గా ఎప్రిల్ 14న హైద్రాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రత్యేక కార్యకృక్రమంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో పలు రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు దళితరత్న అవార్డులు అందజేశారు. రంగారెడ్డి జిల్లా,షాబాద్ మండలం,బోడంపహడ్ గ్రామానికి చెందిన ప్రముఖ సంఘసేవకులు కాశమొల్ల కృష్ణ దళితరత్న అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఈ అవార్డును ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్వగ్రుహంలో వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.తన సేవలను గుర్తించి మారుమూల గ్రామానికి చెందిన నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన ప్రతీ ఒక్కరికి కాశమొల్ల కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు యాదయ్య, న్యాయవాదులు సవల్ల సత్యనారాయణ,పి.కృష్ణయ్య,జర్నలిస్టు గిరి,కల్యాణ్ గౌడ్,ధనుంజయ్, సత్యంగౌడ్,శేఖర్,నర్సింహులు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో ఘనంగా శ్రీవాసవిమాత జయంతి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి పద్మారెడ్డి



**మేడిపల్లి ఏప్రిల్ 26( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో శ్రీ కన్యకా పరమేశ్వరి, శివాలయ నిర్మాణ కమిటీ బోడుప్పల్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వాసవి మాత ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలని కోరుకుంటూ త్వరలో శ్రీ వాసవి మాత ఆలయ నిర్మాణం జరగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సీస వెంకటేష్ గౌడ్,భుఖ్య సుమన్,ఆలయ కమిటీ సభ్యులు,పలువురు రాజకీయ ప్రముఖులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాత నిమిషాంబికా దేవిని దర్శించుకున్న కొత్త కిషోర్ గౌడ్



**మేడిపల్లి ఏప్రిల్ 26( మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ పరిధిలోని శ్రీమాతా నిమిషాంబికా దేవి అమ్మవారిని మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కొంగుబంగారంగా ప్రసిద్ధిగాంచిన శ్రీమాతా నిమిషాంబికా దేవి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులకే కాదు.... సంస్థ రక్షణకు సైతం పోరాడుతాం

- ఎస్సిఈయు(సిఐటియు) రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, అల్లి రాజేందర్



**(మన ప్రజావాణి) మందమర్రి:-లి ఏప్రిల్ 26:**యూనియన్ అంటే కేవలం కార్మికుల హక్కుల కొరకు యాజమాన్యం,ప్రభుత్వాలతో కాకుండా ఆ కార్మికులు పనిచేస్తున్న సంస్థ ఆర్థిక స్థిరత్వం కొరకు సైతం పోరాడుతాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి పరిరక్షణ కొరకు తెలంగాణ విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన సుమారు 46 వేల కోట్ల రూపాయల బకాయిల కొరకు హైదరాబాద్ లోని విద్యుత్ సౌధ వద్ద పెద్ద ఎత్తున ఏప్రిల్ 28న చేయబోయే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. సింగరేణి సంస్థ లాభాల ప్రకటన సమయంలో ఎన్నో గొప్పలు చెప్పే ప్రజాప్రతినిధులు నేడు కార్మికుల జీతాల కొరకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోకుండా ఉండడం ఎందుకో అర్థం కావడం లేదని, సింగరేణి సంస్థపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంస్థ ఆర్థిక స్థిరత్వం కొరకు నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నుండి బకాయిలు ఇవ్వకపోతే ఆ సంస్థలకు బొగ్గును, జైపూర్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ను నిలిపి వేసి, ఒత్తిడి తెచ్చే ఆలోచనను పరిశీలించాలని యాజమాన్యానికి సూచించారు. ఇప్పటికే కార్మికులకు సరైన పనిముట్లు, డ్రిల్ బిట్లు, డ్రిల్ రాడ్లు, గిర్ మిట్లు, కీలలు ఇవ్వకున్నా కష్టపడి పని చేస్తున్నారని, క్వార్టర్లు రిపేరు చేయడం లేదని, కార్మికులకు చాలా వరకు సౌకర్యాల కల్పనలో విఫలమవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న కార్మికులను మంచి వైద్యం కొరకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఆపరేషన్ల కొరకు రెఫరల్ మొదటిసారి పంపి రెండవసారి రివ్యూ కొరకు మళ్ళీ రిఫరల్ చేయకుండా ఇబ్బందుల పాలు చేయడం సరి కాదని, నిత్యవసర సరుకులు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకుండా ఉండటం వలన సూపర్ బజార్లలో ఎవరు సరుకులు తీసుకోవడం లేదని సాకు చూపుతూ, సూపర్ బజార్లను ఎత్తివేసే ఆలోచనలు చేస్తున్నారని,మరో వైపు సెక్యూరిటీ సిబ్బందికి ఇప్పటివరకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వలేదని, కొత్తగా తీసుకున్న మహిళలకు యూనిఫాం క్లాత్ ఇవ్వకుండా యూనిఫామ్ ధరించి రావాలని ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు. ఇన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్న లేబర్ కమిషనర్ ఇచ్చిన గుర్తింపు కాలపరిమితి ముగిసిన సైతం ఇంకా గుర్తింపు ఉందని కొనసాగుతున్న కార్మిక సంఘాలు ఈ సమస్యలను పట్టించుకోకుండా కేవలం జనరల్ షిఫ్ట్ లలో సులువు పనులలో ఉంటూ, కాలం గడుపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు జడల ప్రవీణ్,దెబ్బటి శ్రీనివాస్, ఆర్గనైజర్ చైతన్య రెడ్డి, నాగవెల్లి శ్రీధర్, బుద్ధ సురేష్, హరీష్ లు పాల్గొన్నారు.

# ముల్కనూరులో వైభవంగా పోచమ్మ బోనాలు

- భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తజనం
- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**చిగురుమామిడి, ఏప్రిల్ 26 (మన ప్రజావాణి ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముల్కనూరు గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ పట్నాల వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం గ్రామ దేవత పోచమ్మ తల్లికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

దప్పు చప్పుళ్లతో మారుమోగిన గ్రామం:

ఆదివారం ఉదయం నుంచే మహిళలు సాంప్రదాయబద్ధమైన వస్త్రధారణలో, పసుపు-కుంకుమలతో అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకుని మంగళ హారతులతో ఆలయానికి తరలివచ్చారు. డప్పుల మోత, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. భారీ ఊరేగింపుతో గ్రామ వీధులన్నీ భక్తుల సందడితో కిక్కిరిశాయి.

అమ్మవారికి నైవేద్యాలు -- ప్రత్యేక పూజలు:

ఆలయానికి చేరుకున్న అనంతరం భక్తులు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం శాంతియుతంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి గౌడ సంఘం ప్రతినిధులు సమగ్ర ఏర్పాట్లు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రెసిడెంట్ పైడిపెల్లి చంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ పైడిపెల్లి వెంకటేష్ గౌడ్, అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్ ,పూదరి వేణు, మహేష్, సతీష్, శ్రీనివాస్, అభిలాష్, నరేందర్, సురేందర్, మాజీ ఉపసర్పంచ్ పైడిపెల్లి నరేష్, హరీష్ మరియు గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రేకొండలో వైభవంగా పోచమ్మ బోనాలు

- గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





**చిగురుమామిడి, ఏప్రిల్ 26 (మన ప్రజావాణి ప్రతినిధి):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గౌడ కుల బాంధవులు ఘనంగా నిర్వహించారు.

డప్పు చప్పుళ్లతో ఊరేగింపు:

ఉదయం నుంచే మహిళలు సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలతో అలంకరించిన బోనాలను నెత్తిన ఎత్తుకుని మంగళహారతులతో ఆలయానికి బయలుదేరారు. డప్పుల మోత, భక్తుల నినాదాల మధ్య భారీ ఊరేగింపు నిర్వహించగా గ్రామం మొత్తం ఉత్సవ వాతావరణంతో మార్మోగింది.గౌడ కులస్తులు మాట్లాడుతూ... ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పచ్చగా పండాలని, గ్రామ ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు.

ఆలయానికి చేరుకున్న భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు తమ కోరికలు నెరవేరాలని కోళ్లు, గొర్రెలను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ వీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో రేకొండ గౌడ సంఘం అధ్యక్షులు గోపగోని సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులు దామోదర్ గౌడ్, కోశాధికారి ఏరుకొండ తిరుపతి గౌడ్, సలహాదారులు జున్నూరి రామయ్య గౌడ్, పడాల లక్ష్మయ్య గౌడ్, పరకాల వెంకటేశం గౌడ్ ,కార్యవర్గ సభ్యులు గోపగోని సత్తయ్య గౌడ్, జున్నూరి సదానందం గౌడ్, సుధగోని అనిల్ గౌడ్, గొడిశాల సురేష్ గౌడ్, భీమగోని తిరుపతి గౌడ్, పడాల శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాకాల రమేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, గౌడ యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిటేషన్ కార్డులు జారీ

- అర్హులైన ప్రతి జర్నలిస్టుకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** వనపర్తి ఎమ్మెల్యే. తూడీ మేఘా రెడ్డి సహకారంతో వనపర్తి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డుల విషయంలో న్యాయం జరుగుతుందని టి డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షులు. డీ. మాధవ రావు పేర్కొన్నారు.వనపర్తి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు వచ్చేలా చూడాలని యూనియన్ జిల్లా అధ్యక్షులు మాధవ రావు ఎమ్మెల్యే.మేఘా రెడ్డి ని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన అర్హులైన జర్నలిస్టులకు అక్రిటేషన్ కార్డులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు మాధవరావు తెలిపారు.

# "నీ గుట్టు అంతా నాకు తెలుసు": బుడ్డోడికి ఇషాన్ కిషన్ వార్నింగ్



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా శనివారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన శతకాలలో ఒకటిగా తన పేరును లిఖించుకున్నాడు. మొత్తం 37 బంతుల్లో 103 పరుగులు చేసిన వైభవ్ ఇన్నింగ్స్ సాయంతో రాజస్థాన్ రాయల్స్ 228 పరుగుల భారీ స్కోరు సాధించింది.

అయితే ఇంతటి భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఛేదించింది. ఇషాన్ కిషన్ కేవలం 31 బంతుల్లో 74 పరుగులతో విధ్వంసం సృష్టించగా.. అభిషేక్ శర్మ (57) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరి ధాటికి సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ జరిగింది. చిన్నవాడైన వైభవ్ అద్భుత బ్యాటింగ్‌ను ఇషాన్ అభినందిస్తూనే.. సరదాగా అతడిని హెచ్చరించాడు. ఇషాన్ కిషన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "వైభవ్ ఆడుతున్న తీరు చూస్తుంటే భయం వేసింది. అతను మరో రెండు ఓవర్లు క్రీజులో ఉండి ఉంటే స్కోరు 258కి చేరుకునేది. సాకిబ్ హుస్సేన్ అతడిని ఔట్ చేయడంతో మేము ఊపిరి పీల్చుకున్నాం. అతను బ్యాటింగ్ చేస్తున్న పిచ్చి వేగం గురించి మాట్లాడుతూ.. వచ్చేసారి మా జట్టుతో ఆడేటప్పుడు కొంచెం నెమ్మదిగా ఆడమని చెప్పాను. నీ రహస్యాలన్నీ, నీ ఇన్‌సైడ్ స్టోరీలన్నీ నాకు తెలుసు అని అతడిని సరదాగా ఆటపట్టించాను" అని జియో హాట్‌స్టార్‌తో జరిగిన చర్చలో వెల్లడించాడు.

ఇదే క్రమంలో ఇషాన్ కిషన్ తన టీమిండియా రీ-ఎంట్రీ గురించి కూడా మాట్లాడాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ తరఫున 500కు పైగా పరుగులు చేసి, మళ్లీ జాతీయ జట్టులోకి రావడం గురించి వి రిస్తూ.. జట్టులో చోటు కోల్పోయినప్పుడు ఏడవడం లేదా బాధపడటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నాడు.

# వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ నుంచి ఔట్, అసలు కారణం..



సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పై బిగ్ అప్డేట్. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ జోరు మామూలుగా లేదు. సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. 15 ఏళ్ల వయసులో రికార్డుల మోత మోగిస్తూ.. క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలు అందుకుంటున్న వైభవ్ సూర్యవంశీ తీవ్రంగా గాయపడ్డాడు. టీం సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ గాయం పైన బిగ్ అప్డేట్ వచ్చింది. సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో వైభవ్ సూర్యవంశీ మరో సెంచరీ నమోదు చేసాడు. ఐపీఎల్ హిస్టరీలో ఇది మూడో ఫాస్టెస్ట్ సెంచరీ. కానీ ఆ తర్వాత ఫీల్డింగ్ చేస్తూ వైభవ్ సూర్యవంశీ గాయ పడ్డాడు. తొడ కండరాలు పట్టేయడంతో నొప్పితో బాధపడ్డాడు. సహాయక సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాడు. వైభవ్ ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో ఉన్నాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన ఓవర్ పిచ్ బంతిని ఇషాన్ కిషన్ కవర్స్ దిశగా భారీ షాట్ ఆడాడు. ఆ బంతిని అడ్డుకోవడానికి సర్కిల్ లోపల ఉన్న వైభవ్ సూర్యవంశీ వెనక్కి పరిగెత్తాడు. అయితే బంతిని వెంబడిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అతనికి హామ్‌స్ట్రింగ్ పట్టేసింది. వెంటనే నడవలేక మైదానంలోనే కూలబడిపోయాడు. వైభవ్ ఇబ్బంది పడటం చూసి వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు. కానీ నొప్పి తీవ్రంగా ఉండటంతో అతను లేచి నడవలేకపోయాడు. కనీసం అడుగు తీసి అడుగు వేయడానికి కూడా ఇబ్బంది పడటంతో, సపోర్ట్ స్టాఫ్ అతనిని భుజాల మీద మోసుకుంటూ మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. సెంచరీ హీరో ఇలా వెళ్లడం ఎవరికీ నచ్చలేదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్..278 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసం సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే వైభవ్ సేవలు చాలా అవసరం. ఈ హామ్‌స్ట్రింగ్ గాయం తీవ్రమైనది అయితే.. వైభవ్ కనీసం 2-3 వారాల పాటు ఆటకు దూరం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# కొంపముంచిన జడేజా.. బుడ్డోడి శతకం వృథా



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలుపొందింది. శనివారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సెంచరీ వృథా అయ్యింది.

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ రాయల్స్ ఓటమి పాలైంది. రవీంద్ర జడేజా ఘోర తప్పిదంతో పాటు లోయార్డర్ బ్యాటింగ్ వైఫల్యం రాజ స్థాన్ రాయల్స్ విజయవకాశాలను దెబ్బతీ సింది. చెలరేగిన ఇషాన్..229 పరుగుల భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (31 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 74), అభిషేక్ శర్మ(29 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 57) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. నితీష్ కుమార్ రెడ్డి(18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ రెండేసి వికెట్లు తీయగా.. డొనోవన్ ఫెర్రీరా ఒక వికెట్ తీసాడు. అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 103)సెంచరీతో చెలరేగగా.. ధ్రువ్ జురెల్(35 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో రాణించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(2/38) రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, సాకిబ్ హుస్సేన్, నితీష్ కుమార్ రెడ్డి, ప్రఫుల్ హింగేలు తలో వికెట్ తీసారు. కొంపముంచిన జడేజా..229 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభారంభం దక్కలేదు. తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఔటవ్వగా.. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జట్టును ఆదుకున్నారు. అయితే 30 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద తుషార్ పాండే బౌలింగ్‌లో అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస జడేజా వదిలేసాడు.

# అర్ధ శతకంతో మెరిసిన తమిళ తంబీ.. గుజరాత్‌కు నాలుగో విజయం..



పంతొమ్మిదో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ హ్యాట్రిక్ ఓటమి తప్పించుకుంది. చెపాక్ స్టేడియంలో రబడ (3-25) విజృంభణతో చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోర్ కొట్టనివ్వని గుజరాత్.. మోస్తరు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మన్ గిల్(33) శుభారంభంతో విజయానికి బాటలు వేయగా.. జోస్ బట్లర్(39 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో 8 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ ఈ ఎడిషన్‌లో నాలుగో విజయం నమోదు చేసింది.

మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ముంబై, ఆర్సీబీ చేతుల్లో చిత్తైన గుజరాత్ చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను దారుణంగా ఓడించింది. తొలు త సీఎస్కేను 158కే కట్టడి చేసిన గుజరాత్.. మోస్తరు ఛేదనను గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మన్ గిల్(33)లు దూకుడుగా ఆరంభించారు. వీరిద్దరి జోరుతో గుజరాత్ పవర్ ప్లేలో 55 రన్స్ కొట్టింది. కానీ నూర్ అహ్మద్ ఓవర్లో గిల్‌ను శాంసన్ స్టంపౌట్ చేయగా తొలి వికెట్ పడింది. అనంతరం జోస్ బట్లర్(39 నాటౌట్), సుదర్శన్ జోరు కొనసాగించారు. లోకల్ బాయ్ సుదర్శన్ తన స్టయిల్ ఆటతో అర్ధ శతకం బాదేసి గుజరాత్ గెలుపు ఖాయం చేశాడు. బట్లర్ అండగా తమిళ తంబీ చెలరేగడంతో చెన్నై బౌలర్లు వికెట్ తీయలేక అపసోపాలు పడ్డారు. నూర్ ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్ బాదిన సుదర్శన్ .. గుర్జప్‌నీత్ వేసిన 16వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. విజయానికి ఐదు పరుగుల దూరంలో అకీల్ హొసేన్ ఓవర్లో సుదర్శన్ ఔటైనా.. సిక్సర్‌తో లాంఛనం ముగించిన బట్లర్ 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు. చెన్నైని ఆదుకున్న గైక్వాడ్పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు. రబడ, సిరాజ్ ధాటికి 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే స్కోరందించాడు గైక్వాడ్.

# సఫారీలను హడలెత్తించిన దీప్తి.. నాలుగో టీ20లో భారత్‌దే విజయం..!

దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్‌లో భారత మహిళల జట్టు ఎట్టకేలకు బోణీ కొట్టింది. హ్యాట్రిక్ ఓటములతో ట్రోఫీ సమర్పించుకున్న టీమిండియా.. నాలుగో టీ20లో ఆతిథ్య జట్టుకు షాకిచ్చింది. దీప్తి శర్మ(36 నాటౌట్, 5-19) ఆల్‌రౌండ్ షోకు జెమీమా రోడ్రిగ్స్(43) కీలక ఇన్నింగ్స్ తోడవ్వగా సఫారీలపై 14 పరుగుల తేడాతో గెలుపొంది పరువు కాపాడుకుంది. ఈ విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన వైట్‌వాష్ తప్పించుకుంది.



పొట్టి ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌లో భారత మహిళల జట్టు తొలి విజయంతో మురిసింది. దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్ కోల్పోయిన టీమిండియా ది వాండరర్స్ స్టేడియంలో పంజా విసిరింది. తొలుత జెమీమా రోడ్రిగ్స్(43), దీప్తి శర్మ(36 నాటౌట్), రీచా ఘోష్(34 నాటౌట్)ల మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. అనంతరం దక్షిణాఫ్రికాను 171కే కట్టడి చేసింది. బ్యాటుతో రాణించిన దీప్తి బంతితోనూ చెలరేగుతూ ఐదు వికెట్ల ప్రదర్శన చేసింది. ఫామ్‌లో ఉన్న లారా వొల్వార్డ్(18)ను ఔట్ చేసి క్రాంతి గౌడ్ బ్రేకివ్వగా.. దీప్తి శర్మ తిప్పేయడంతో సఫారీ మిడిలార్డర్ పెవిలియన్ బాట పట్టింది. తంజిబ్ బ్రిట్స్(30) దూకుడుకు చరణి చెక్ పెట్టింది. డేంజరస్ సునే లుస్(40), అనెరీ డెర్క్‌సెన్(9), రెనెకే(21) అయబొగ ఖాకా(1), సెఖుఖునే(4)లను ఔట్ చేసిన దీప్తి తొలిసారి టీ20ల్లో ఐదు వికెట్లు పడగొట్టింది. దాంతో, 14 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ పరాజయాలకు ముగింపు పలికింది. ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ సోమవారం బెనోనిలోని విల్లోమూరే పార్క్‌లో జరుగనుంది.

# చెన్నైని ఆదుకున్న గైక్వాడ్.. నాలుగో విజయం ఎవరిదో..!

పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు. 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే స్కోరం దించాడు. సొంత మైదానంలో దంచేస్తాం అనుకుంటే చెన్నై సూపర్ కింగ్ హిట్టర్లలు వరసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. టాస్ ఓడిన జట్టుకు శుభారంభం ఇస్తారనుకుంటే పేసర్ రబడ (3-25) ధాటికి గత మ్యాచ్ శతక వీరుడు సంజూ శాంసన్(11) ఔటవ్వగా.. కొత్త కుర్రాడు ఉర్విల్ పటేల్(4)ను సైతం రబడ వెనక్కి పంపాడు. ఫామ్‌లో ఉన్న సర్ఫరాజ్ ఖాన్(0)ను సిరాజ్ .. డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చారు. అంతే..



మైదానంలో నిశబ్దం ఆవహించింది. చూస్తుండగానే నాలుగు వికెట్లు పడిన వేళ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్), శివం దూబే(22)లు ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ భాగస్వామ్యంగుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గైక్వాడ్, దూబేలు పెద్ద షాట్లకు యత్నించలేదు. ఒక్క బౌండరీ రాకపోవడంతో నెట్‌రన్‌రేటు నాలుగు లోపే ఉంది. అయితే.. హోల్డర్ వేసిన 12వ ఓవర్ చివరి బంతికి దూబే బౌండరీతో స్కోర్ యాభై దాటింది. ఆ తర్వాత అర్షద్ ఓవర్లో గేర్ మార్చిన గైక్వాడ్ రెండు సిక్సర్లతో ఊపు తెచ్చాడు. రషీద్ ఓవర్లో దూబే 4, 6 గైక్వాడ్ బౌండరీతో 21 రన్స్ పిండుఉకన్నారు.

అయితే.. అర్షద్ సూపర్ డెలివరీకి దూబే ఆఫ్ స్టంప్ ఎగిరిపోవడంతో తెరపడింది.

# వైభవ్ ఆట నచ్చింది.. ఇప్పుడు అతడే నా ఫేవరెట్ ప్లేయర్..

ఐపీఎల్లో రెండో శతకంతో రికార్డు నెలకొల్పిన వైభవ్ సూర్యవరి అభిమానులు పెరిగిపోతున్నారు. తొలి బంతి నుంచే విరుచుకుపడే ఈ హిట్టర్ ఆటకు ఫిదా అవుతున్న దిగ్గజాలు 'వారెవ్వా .. ఏమన్న ఆడుతున్నాడా' అని ప్రశంసలు కురిపిస్తున్నారు. తన దూకుడైన ఆటతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్ల మనసులు గెలుచుకుంటున్న వైభవ్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం అభిమానిగా మారాడు. శనివారం జైపూర్ 36 బంతుల్లోనే శతకం బాదిన ఈ చిచ్చరపిడుగు ఆటపై కమిన్స్ ప్రశంసలు కురిపించాడు. పంతొమ్మిదో సీజన్‌లో విధ్వంసక ఆటతో ప్రపంచ స్థాయి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. దూకుడే మంత్రగా ఆడుతూ రాజస్థాన్ రాయల్స్‌కు మెంపు ఆరంభాలిస్తున్న ఈ కుర్రాడి ఆటకు తాను వీరాభిమానినిఇ అయ్యానంటున్నాడు కమిన్స్. జైపూర్‌లో వైభవ్ కళ్లారా చూసిన ప్యాటీ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ నా కొత్త ఫేవరెట్ ప్లేయర్ వైభవ్ అని పేర్కొన్నాడు. 'వైభవ్ నా కొత్త ఫేవరెట్ క్రికెటర్. అతడు బంతిని బలంగా



కొడుతున్నాడు. అతడి ఆట చూడడం చాలా అద్భుతంగా అనిపించింది. బౌలర్లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలి. బౌలింగ్ లయ తప్పితే బంతి ఎక్కడికో వెళ్తుంది. వైభవ్ ఆట నన్ను ఆకట్టుకుంది. అతడు కెరీర్‌ను చాలా గొప్పగా మొదలెట్టాడు. వైభవ్ ఆడే విధానం నాకు చాలా నచ్చింది. అతడు మ్యాచ్‌ను చేతుల్లోంచి లాగేసుకుంటాడు' అని కమిన్స్ వైభవ్‌పై ప్రశంసలు కురిపించాడు.

వైభవ్ సెంచరీ వృథాపంతొమ్మిదో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు చూపిస్తోంది. ఉప్పల్‌లో హ్యాట్రిక్ విజయాలకు కొనసాగింపుగా జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. వైభవ్ పిడుగల్లే విరుచుకుపడ్డారు.

# ఆటుపోట్ల మార్కెట్లో పెట్టుబడి వ్యూహాలు ఎలా

కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27)లోనూ దేశీయ స్టాక్ మార్కెట్ ఊగిసలాడుతోంది. ఈ ఊగిసలాటతో గత రెండేళ్లుగా రేసుగుర్రాల్లా పరుగెత్తిన సూచీలు ఇప్పుడు తీవ్ర ఆటుపోట్లు ఎదు ర్కొంటున్నాయి. ఈ ప్రభావం ఈక్విటీ మార్కెట్లతో పాటు ఇతర పెట్టుబడుల మార్కెట్లపైనా కనిపిస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధంతో ఇది మరింత తీవ్రమైంది. అయితే కొన్ని పెట్టుబడుల వ్యూహాల ద్వారా మదుప రులు ఈ ఆటుపోట్ల నుంచి బయటపడవచ్చు. అవేమిటంటే..లక్ష్యాలు సరిదిద్దుకోవడంచాలా మంది మదుపరులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికే కట్టుబడి ఉంటారు. పెట్టుబడుల మార్కెట్లో ఇది సరైన వ్యూహం కాదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులు, ఆదాయాలు, వ్యక్తిగత బాధ్యతలకు అనుగుణంగా ఈ లక్ష్యాలనూ ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలి. ఇందుకు ఈ ఆర్థిక సంవత్సరం సరైన సమయం. ఉదాహరణకు మీ ఆర్థిక లక్ష్యం రెండేళ్ల దూరంలో ఉందనుకుందాం. ప్రస్తుత



ఆటుపోట్ల నేపథ్యంలో ఈక్విటీలో భారీ పెట్టుబడులు ఏ మాత్రం సరైంది కాదు. అదే రిటైర్మెంట్ వంటి దీర్ఘకాలిక లక్ష్యాలైతే, ప్రస్తుత ఆటుపోట్లలో మంచి కంపెనీల షేర్లు కొనుగోలు చేయడం మంచిది. ఇది సంపద సృష్టికి దోహదం చేస్తుంది. అంటే సమయం, సందర్భాన్ని బట్టి ఎప్పటికప్పుడు పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా పెట్టుబడుల వ్యూహం మార్చుకోవాలి. పెట్టుబడుల కేటాయింపుఆర్థిక లక్ష్యాల సాధనలో పెట్టుబడుల కేటాయింపుదీ కీలక పాత్ర. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఒక్క ఆస్తులపైనా ముఖ్యంగా ఈక్విటీ మార్కెట్లో అధిక పెట్టుబడులు ఏ మాత్రం మంచిది కాదు. అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ సంవత్సరం మార్కెట్లు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటాయో తెలియని స్థితి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మదుపరులు తమ పెట్టుబడులను ఒకే ఆస్తుల్లో మదుపు చేయకుండా ఈక్విటీ, రుణ పత్రాలు, బులియన్ వంటి ఆస్తుల్లోనూ పెట్టడం మంచిది. దీనివల్ల ఒక పెట్టుబడి నిరాశ పరిచినా.. ఇంకో పెట్టుబడి ఆదుకుంటుంది. దీంతో పెట్టుబడుల 'అసలు'కూ పెద్దగా ధోకా ఉండదు. ఉదాహరణకు ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నప్పుడు రుణ పత్రాల మార్కెట్ స్థిరమైన రాబడులు అందిస్తుంది. అదే అంతర్జాతీయ ఆటుపోట్లు ఎదురైతే బంగారం, వెండిలో పెట్టుబడులు 'అసలు'కు శ్రీరామ రక్ష. ఇలా చేయడం వల్ల దీర్ఘకాలిక పెట్టుబడి లక్ష్యాలూ నెరవేరతాయి.

రుణ పత్రాల్లో పెట్టుబడులుఈక్విటీ మార్కెట్లు జోరు మీద పెద్దగా పట్టించుకోరు.

# అంజలికి కథ చెప్పేందుకు వెళ్లిన విశాల్.. 'మకుటం' కాన్సెప్ట్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'మకుటం'. ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై ఆర్.బి.చౌదరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నుంచి వస్తున్న 99వ సినిమా కావడం విశేషం. ఈ మూవీలో దుషార విజయన్, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. తంబి రామయ్య, ఐర్జె తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా అంజలి, విశాల్ ఓ కాన్సెప్ట్ వీడియోతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. డైరెక్టర్ అయిన విశాల్ అంజలి దగ్గరకి కథ చెప్పేందుకు వెళ్తాడు. ఇక కథ చెప్పండి డైరెక్టర్ గారు అని అంజలి అంటారు. ఒక అందమైన గ్రామం అని విశాల్ మొదలు పెట్టగానే.. అది ప్రొడక్షన్ వాళ్లు చూసుకుంటారు కదా.. ముందు మీరు కథ చెప్పండి అంటూ కౌంటర్ వేస్తుంది అంజలి. విశాల్ కథ చెబుతూ ఉంటే మధ్యమధ్యలో సైటైర్స్ వేస్తూ.. మేనేజర్ మంచి కథ అని చెప్పారే.. అసలు మీ వద్ద కథ ఉందా..? అని అడగడంతో విశాల్ పారిపోతాడు. రేపు వచ్చి మరో కథ చెబుదామని వెళ్లిపోయే కాన్సెప్ట్ వీడియో ఆసక్తికరంగా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది.మకుటం చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. విశాల్ దర్శకత్వ బాధ్యతలతోపాటు స్క్రీన్‌ప్లే కూడా చూసుకోనున్నాడు. విశాల్, అంజలి కాంబినేషన్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. మరి ఈ ఇద్దరు ఎలాంటి స్టోరీతో రాబోతున్నారన్నది చూడాలి. ఇందులో నెవ్వర్ బిఫోర్ నెవ్వర్ ఆఫ్టర్ అనేలా క్లైమాక్స్ ఉండబోతుందని.. ఓవైపు దర్శకునిగా, మరోవైపు నటుడిగా విశాల్ విశ్వరూపం చూపించడం ఖాయమని మేకర్స్ చెబుతున్నారు.

## ఐదు బ్రేకప్స్, వన్ సైడ్ లవ్ స్టోరీ ... బిగ్ బాస్ ఫేం అర్జున్ కళ్యాణ్ ఎమోషనల్ కామెంట్స్



సినిమాలతో కెరీర్ ప్రారంభించి, సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ కళ్యాణ్, రియాలిటీ షో 'బిగ్ బాస్ సీజన్ 6'లో పాల్గొని మరింత పాపులారిటీ సంపాదించాడు. ప్రస్తుతం పలు టీవీ కార్యక్రమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీగా ఉన్న ఆయన తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు తన జీవితంలో ఐదు బ్రేకప్స్ జరిగాయని వెల్లడించారు. వాటిలో ఒకటి మాత్రమే పరస్పర అంగీకారంతో జరిగిన బ్రేకప్ కాగా, మిగిలినవి ఎక్కువగా వన్ సైడ్ లవ్ స్టోరీలేనని చెప్పారు. చదువుకునే రోజుల్లో కొంతమంది తనకు ప్రపోజ్ చేసినా, తాను మాత్రం సీరియస్‌గా ప్రేమించిన ఒక అమ్మాయికి తన ప్రేమను వ్యక్తం చేసినప్పటికీ, ఆమె నుంచి అంగీకారం రాలేదని తెలిపారు.ఆ ప్రేమ ఘటనకు చాలా కాలం అయిందని, ఇప్పుడు ఆ భావాలు తగ్గిపోయినా... అప్పట్లో జరిగిన సంఘటన తనకు హార్ట్ బ్రేక్ లా అనిపించిందని చెప్పారు. ఇప్పటికీ ఎక్కడో ఒకచోట ఆ వ్యక్తి గుర్తుకు వస్తుందని, అయితే గతంలో ఉన్న భావోద్వేగం ఇప్పుడు లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా ఆయన పంచుకున్నారు. తాను ప్రేమించే అమ్మాయి తనకే వచ్చి ప్రపోజ్ చేయాలని ఒక కల ఉందని, కానీ అది జరగదని భావిస్తున్నాన న్నారు. ప్రస్తుతం నిజాయితీతో ఉన్న ప్రేమ ఎక్కువగా నిలవడం లేదని, మంచి మనసుతో ఉండే అబ్బాయిలను కొందరు అభిప్రాయపడ్డారు.

## సర్కార్ సీజన్ 6'లో సందడే సందడి... మల్లారెడ్డి స్పెషల్ ఎంట్రీతో హైప్




ప్రముఖ ఓటీటీ వేదిక ఆహా ప్రత్యేక కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది. సూపర్ హిట్ సినిమాలు, ఆసక్తికర వెబ్ సిరీస్‌లతో పాటు వినోదాత్మక గేమ్ షోలతో అభిమానులను కట్టిపడేస్తోంది. ప్రస్తుతం ఆహాలో ప్రసారమవుతున్న 'సర్కార్ సీజన్ 6' మంచి విజయాన్ని అందుకుని దూసు కుపోతోంది.ఈ గేమ్ షోకు సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. తన కామెడీ టైమింగ్, చమత్కారాలతో ప్రేక్షకులను అలరిస్తూ షోను మరింత రంజుగా మార్చు తున్నారు. ఇదివరకు తొలి మూడు సీజన్లకు ప్రదీప్ మాచిరాజు హోస్ట్‌గా ఉండగా, నాలుగో సీజన్ నుంచి సుధీర్ ఎంట్రీ ఇవ్వడంతో షో మరింత పాపులర్ అయింది.'ఈసారి అంతకు మించి' అనే ట్యాగ్‌తో సాగు తున్న సీజన్ 6లో ఇప్పటికే పలువురు ప్రముఖులు పాల్గొని ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశారు. ఇప్పుడు పదో ఎపిసోడ్ కోసం విడుదలైన తాజా ప్రోమో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ ఎపిసోడ్‌లో ప్రత్యేకంగా నలుగురు ప్రముఖులు గెస్ట్‌లుగా హాజరుకానున్నారు. కమెడియన్ అలీ, బిగ్ బాస్ ఫేమ్ విష్ణుప్రియ, నటుడు శివాజీ ఈ ఎపిసోడ్‌లో పాల్గొననున్నారు. వీరితో పాటు స్పెషల్ గెస్ట్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. ఎప్పుడూ తనదైన స్టైల్, నిలవనున్నారు.

# టబు మేనల్లుడు ఫతే రంధవా హీరోగా ఎంట్రీ... దారా సింగ్ బయోపిక్‌తో అరంగేట్రం

భారతీయ చలనచిత్ర రంగంలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన సీనియర్ నటి టబు ఇప్పుడు తన కుటుంబం నుంచి మరో నట వారసుడిని పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ఆమె సోదరి, ఒకప్పటి ప్రముఖ నటి ఫరా నాజ్ కుమారుడు ఫతే రంధవా త్వరలోనే హీరోగా అరంగేట్రం చేయబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో టబు, ఫతే కలిసి దిగిన సెల్ఫీలు వైరల్‌గా మారాయి. ఈ ఫోటోల్లో వారి మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించడంతో పాటు, ఫతే లుక్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.ఫతే రంధవా మరెవరో కాదు... ప్రముఖ నటి ఫరా నాజ్, సీనియర్ నటుడు విందు దారా సింగ్ కుమారుడు. అంటే లెజెండరీ నటుడు, రెజ్లర్ దారా సింగ్ మనవడు కూడా. గత కొంతకాలంగా నటనలో శిక్షణ తీసుకుంటున్న ఫతే, తన తాత దారా సింగ్ జీవితకథ ఆధారంగా తెరకెక్కే బయోపిక్ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ విషయంలో టబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తన మేనల్లుడు కెరీర్ కోసం సరైన కథలు, దర్శకులను ఎంపిక చేసే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫతే ప్రముఖ నిర్మాణ సంస్థల వద్ద సహాయ దర్శకుడిగా పని చేసి సినీ రంగంలోని మెళకువలు నేర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.కథలు టబు, ఫరా నాజ్ సోదరీమణులు హైదరాబాద్‌కు చెందినవారే. టబు అసలు పేరు తబస్సుమ్ ఫాతిమా హాష్మీ. హైదరాబాద్‌లో చదువుకున్న ఆమె తర్వాత ముంబైకి వెళ్లి సినీ ప్రయాణాన్ని కొనసాగించారు. మరోవైపు 1980లలో బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా వెలిగిన ఫరా నాజ్, తర్వాత కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రస్తుతం ఫరా నాజ్ తన కుమారుడు ఫతేతో కలిసి ముంబైలో నివసిస్తున్నారు. తన కుమారుడు మంచి నటుడిగా ఎదగాలని ఆమె ఆశిస్తుండగా, ఫతే కూడా తన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని



కృషి చేస్తున్నాడు. టబు అనుభవం, పరిచయాలు ఫతే కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి టబు మేనల్లుడు ఫతే రంధవా వెండితెర అరంగేట్రంపై ఆసక్తి పెరుగుతోంది

# 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ రిలీజ్ ముందుకు... కొత్త తేదీ ప్రకటించిన జీ5

బాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రాల్లో 'ది కేరళ స్టోరీ 2' ఒకటి. గతంలో వచ్చిన 'ది కేరళ స్టోరీ' చిత్రం భారీ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సున్నితమైన అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తెరకెక్కిన ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు అదే కథకు కొనసాగింపుగా దర్శకుడు కామాఖ్యా నారాయణ్ సింగ్ 'ది కేరళ స్టోరీ 2'ను మరింత లోతుగా, కొత్త కోణంలో తెరకెక్కించారు. అయితే ఈ సీక్వెల్‌కు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి స్పందన మాత్రం రాలేదు. ఇదిలా ఉండగా, ఈ సినిమా ఓటీటీ విడుదలపై తాజా అప్డేట్ వచ్చింది. ప్రముఖ వేదిక జీ5 మొదట ఈ చిత్రాన్ని మే 8న స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. కానీ తాజాగా విడుదల తేదీని మార్చి, ఒక వారం ముందుకు జరిపింది. దీంతో ఇప్పుడు ఈ చిత్రం మే 1 నుంచే ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. ఈ నిర్ణయం సినిమాను ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్‌గా మారింది. థియేటర్లలో మిస్సయినవారికి ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.ఈ చిత్రంలో అదితి భార్య, ఉల్కా గుప్తా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై విపుల్ షా ఈ సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ




వేదికపై ఎలాంటి స్పందన దక్కించుకుంటుందో చూడాలి.ఈ చిత్రంలో గ్లామర్‌కు కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు కావడంతో నటీనటులు తమ పాత్రలను ఎంతో నిబద్ధతతో పోషించారు. ప్రతి పాత్రలోని భావోద్వేగాలు, సంఘర్షణలను ప్రేక్షకులకు బలంగా చేరేలా వారు నటనను ప్రదర్శించారు. ప్రముఖ నిర్మాత విపుల్ షా తన సన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. కథకు తగినట్టుగా నిర్మాణ విలువలు మెరుగ్గా కనిపిస్తాయి. వివాదాలను పక్కన పెడితే, సమాజంలో జరుగుతున్న కొన్ని అంశాలను వెలుగులోకి తీసుకురావాలనే ప్రయత్నం చిత్ర బృందం నుంచి స్పష్టంగా కనిపిస్తుంది.

## తమిళ బిగ్ బాస్ విన్నర్ టాలీవుడ్ ఎంట్రీ.. 'గాడ్స్ అండ్ సోల్జర్స్' టీం క్రేజీ న్యూస్..



దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం 'గాడ్స అండ్ సోల్జర్స్' తమిళ, తెలుగు భాషల్లో వస్తోన్న చిత్రం . ఇప్పటికే విడుదల చేసిన మాస్ అండ్ ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ట్రైజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీతో బిగ్ బాస్ (తమిళం )విన్నర్ ఆరి అర్జునన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం.ఇందులో ఆరి అర్జునన్ పోలీస్ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో నిజాయితీ, ముక్కుసూటితో వ్యవహరించే పోలీసాఫీసర్‌గా ఆరిఅర్జునన్ కనిపించబో తున్నాడట. ఈ సినిమాతో రాజ్‌తరున్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. భరత్, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అమ్ము అభిరామి హీరోయిన్‌గా నటిస్తోంది.దర్శకుడు విజయ్ మెల్టన్ మాట్లాడుతూ.. మా ట్రైజర్‌ను విడుదల చేసి మాకు ప్రోత్సాహం అందించిన దర్శకుడు హరీష్ శంకర్‌కు ధన్యవాదాలు. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని ప్రేక్షకు లకు అందించనుంది. ఈ చిత్రంలో మంచి టాలెంటెడ్ నటీనటులు సరికొత్త అవతారంలో కనిపంచబోతున్నారన్నారని ఇప్పటికే డైరెక్టర్ విజయ్ మిల్టన్ క్లారిటీ ఇచ్చేశారు. స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా కీ రోల్‌లో నటిస్తున్నాడని కూడా చెప్పాడు. రఫ్ నోట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది.

## ధనుష్ 'కర'లో హీరోయిన్ ఎంపికపై ట్విస్ట్... ఫస్ట్ ఛాయిస్ మమితా కాదట, మరి ఎవరు?



కోలీవుడ్ స్టార్ ధనుష్, మలయాళ బ్యూటీ మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించిన తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'కర' విడుదలకు సిద్ధమవుతోంది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ధనుష్, మమితా భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ నెల 30న తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట ఎంపిక మమితా కాదని దర్శకుడు విఘ్నేష్ రాజా తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈ పాత్ర కోసం మొదట చైత్ర జె ఆచార్‌ను ఎంపిక చేసి లుక్ టెస్ట్ కూడా చేశారు. అయితే ఆమె ఇప్పటికే నటించిన 'మై లార్డ్' సినిమాలో కూడా ఇలాంటి గెటప్ ఉండటంతో, రెండు చిత్రాల్లో ఒకే తరహా పాత్రగా కనిపిస్తుందని భావించి మార్పు చేసినట్లు తెలిపారు.ఆ తర్వాత మమితా బైజును సంప్రదించామని, ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా 'కర'లోని పాత్ర ఉండటంతో మొదట అంగీకరిస్తుందో లేదో అనుమానం కలిగిందని చెప్పారు. కానీ కథ విన్న వెంటనే ఆమె ఒప్పుకోవడం ఆశ్చర్యం కలిగించిందని దర్శకుడు వెల్లడించారు. ఇదిలా ఉండగా, తమిళ సినిమాల్లో అవకాశాల కోసం మలయాళ నటీమణులను ఎంపిక చేస్తున్నారన్న విమర్శలపై మమితా బైజు స్పందించారు. ఒక నటిగా కొత్త పాత్రలు చేయడం తన బాధ్యత అని, దర్శకుడు తన పాత్రకు సరిపో తామనుకుంటే అవకాశం ఇస్తారని పేర్కొన్నారు. ఆ అవకాశాన్ని తన ప్రతిభతో తెలిపారు.

# 'మైసా' కోసం రష్మిక యాక్షన్ అవతారం... గిరిజన పాత్రతో కొత్త సవాల్

కన్నడ బ్యూటీగా సినీ ప్రయాణం ప్రారంభించిన రష్మిక మందన్న, 'ఛలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు పొందింది. అనంతరం 'గీతా గోవిందం', 'సరిలేరు నీకెవ్వరు' వంటి హిట్ చిత్రాలతో తన స్థాయిని మరింత పెంచుకుంది. 'పుష్ప' సినిమాలో శ్రీవల్లిగా నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. తర్వా త వరుసగా భారీ ప్రాజెక్టులతో ముందుకు సాగిన రష్మిక, తక్కువ కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు అందుకుని అగ్ర కథానాయికగా నిలిచింది. వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయం



ప్రారంభించిన ఆమె, విజయ్ దేవరకొండతో వివాహం అనంతరం కూడా సినిమాలతో బిజీగా కొనసాగుతోంది.
ప్రస్తుతం ఒకవైపు భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' చిత్రంలో నటిస్తూనే, మరోవైపు లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పూర్తిగా భిన్నమైన గిరిజన యువతిగా కనిపించ బోతోంది. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవడం విశేషం. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యాక్షన్ ప్రధానంగా రూపొందుతోంది. సినిమాలోని పోరాట సన్నివేశాలను అత్యంత సహజంగా, ఉత్కంఠ రేకెత్తించే విధంగా రూపొందించేందుకు చిత్రబృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందకోసం విదేశాల్లో శిక్షణ పొందిన రష్మిక, యుద్ధ విద్యల్లో కూడా నైపుణ్యం సాధించింది. ప్రస్తుతం కేరళలోని అడవుల్లో ఈ చిత్రానికి సంబంధించిన కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ నిపుణుల ఆధ్వర్యంలో సుమారు 15 రోజుల పాటు ఈ భారీ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమాలో రష్మిక రఫ్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతుందని సమాచారం. మొత్తంగా చూస్తే, ఇప్పటివరకు గ్లామర్, రొమాంటిక్ పాత్రలతో ఆకట్టుకున్న రష్మిక, 'మైసా' ద్వారా పూర్తి స్థాయి యాక్షన్ పాత్రలో మెప్పించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా షూటింగ్ అప్డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నాయి. ఇక భవిష్యత్తులో కూడా సమాచారం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com